## ఆర్‌టిసి బస్సులో సిసి కెమెరాలు



2వ పేజీలో...


# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 16, ఆగస్టు 2023 16 పేజీలు


### ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో

# మువ్వన్నెల రెపరెపలు



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ మువ్వన్నెల జెండా మురిసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జాతీయ నాయకుల వేషధారణలతో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో మంత్రులు రాష్ట్ర సమాచార సాంకేతిక ఎలక్ట్రానిక్ పురపాలక పట్టభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, కలెక్టర్‌లు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా మంత్రులు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తిని కొనసాగిస్తూ వారి ఆశయ బాటల్లో పయనించాలని తెలిపారు.

వివరాలు లోపలి పేజీల్లో









### మాటలలో మాత్రమే అభివృద్ధి

# చేతల్లో ఏమి లేదు

- ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిన ప్రాజెక్టుల నిర్మాణాలు
- గృహలక్ష్మి పథకంలో అర్హులకు అన్యాయం - పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి


2లో

### రేకొండ వాటర్ ప్లాంట్

# పునరుద్ధరణకు నోచుకోదా ?

**గ్రామస్థుల విరాళాలతో ఏర్పాటుచేసి శిథిలావస్థ ఎందుకు ?**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో దాదాపు 555 మంది గ్రామ సభ్యులతో ఒక్కో సభ్యుడి వద్ద 300 రూపాయల వరకు విరాళాలు సేకరించి కమిటీగా ఏర్పడి గ్రామపంచాయితీ అనుమతితో షెడ్ నిర్మాణం చేసి కొన్ని సంవత్సరాల పాటు మినరల్ వాటర్ అందించారు. కాలక్రమేణా కారణాలు ఏమో తెలియదు గత నాలుగు సంవత్సరాల నుండి నేటి వరకు మూతబడి ఉన్నదని అప్పుడు డబ్బుల కట్టిన గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.



2 లో..

# జిల్లాలో పోడు భూముల పట్టాల పంపిణీ

- గృహాలక్ష్మి పథకం అమలు
- లక్షరుపాలయ గ్రాంట్ బిసి లబ్ధిదారుల ఎంపిక
- జలవిప్లవానికి తోడు మరో నాలుగు విప్లవాలు
- రాష్ట్ర సమాచార సాంకేతిక ఎలక్ట్రానిక్ పురపాలక పట్టభివృద్ధి శాఖ మంత్రి కేటిఆర్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యం అంతరించి, భారత స్వేచ్ఛకు సార్వభౌమాధికారానికి ప్రతీకగా త్రివర్ణ పతాకం అవిష్కృతమై నేటితో 76 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరుగుతుందని పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సమీకృత కార్యలయంలో జాతీయ జెండాను మంత్రి కేటిఆర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ సిపాయిల తిరుగుబాటు సందర్భంలో వీరోచితంగా పోరాడిన ఝాన్సి లక్ష్మిబాయి, స్వాతంత్ర్య నాజన్మ హక్కు అని చాటిన లోకమాన్య బాలగంగాధర్ తిలక్ శాంతి, అహింసలతో స్వాతంత్ర్య పోరాటాన్ని శిఖరాగ్రాన్ని చేర్చిన మహాత్మగాంధీ అజాద్ హింద్ ఫౌజ్ ను నడిపి సమరసేనానిగా నిలిచిన సుభాష్ చంద్రబోస్ చిరునవ్వుతో ఉరికంబమెక్కిన ధీరుదాత్తుడు భగత్ సింగ్ వంటి ఎందరో మహనీయిల త్యాగ ఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య. స్వాతంత్ర్య పోరాటంలోను నవభారత నిర్మాణంలోను మహెూన్నతమైన పాత్ర పోషించిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, తొలి హెూం మంత్రి సర్ధార్ వల్లబాయ్ పటెల్, సంస్కర్త భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వంటి సేవలు చిరస్మరణీయాలు అని అన్నారు.

**పోడు భూములకు పట్టాల పంపిణీ..:** జిల్లాలో 6మండలాల పరిధిలో 60 గ్రామాలకు చెందిన 1 వేయి614 మంది గిరిజన రైతులకు 2వేల 858 ఎకరాలకు సంబంధించిన పోడు భూముల పట్టాలను అందజేయాడం జరిగిందని అన్నారు.

**బీసి ఎంబీసీలకు లక్ష రుపాయల గ్రాంట్ ..** జిల్లాలో బీసి ఎంబీసీలకు లక్ష రుపాయల గ్రాంట్ మొదటి విడుతగా 600 మందికి అందజేయడం జరిగిందన్నారు. సమాజంలో ఏ పేద వర్గాన్ని వదిలి పెట్టకుండా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న అత్యంత వెనుకబడిన తరగతులైన బీసి ఎంబీసి కుల వృత్తులకు లక్ష రుపాయల గ్రాంట్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

**సాగు సంబురం..** దేశంలో ఎక్కడా లేని విధంగా రైతన్నల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం వినూత్నమైన కార్యక్రమాలు సిఎం కేసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం తీసుకరావడం జరిగిందన్నారు. జిల్లాలో రైతు బంధుతో అన్నదాతకు అండగా ఉంటుందని అన్నారు. ఇప్పటికి జిల్లాలో 11విడుతల్లో 1 వేయి 176 కోట్లు రుపాయాలు రైతుల బ్యాంకు ఖాతల్లో నేరుగా జమ చేయడం జరిగిందని అన్నారు. లక్ష 18వేల మంది రైతులకు లబ్ధి చేకురిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సహా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ స్పూర్తిగా రైతు బంధు పథకాన్ని ప్రవేశ పెట్టాయని అన్నారు. రైతు భీమాతో రైతన్నలకు ఒక గొప్ప భరోసాను అందించిన మానవీయ సర్కారు తెలంగాణ అన్నారు. రైతుల తరుపున ప్రభుత్వమే భీమా ప్రీమియంను చెల్లించి దురదృష్టవశాత్తు చనిపోయిన రైతు కుటుంబానికి 5లక్షలు ఇస్తు భరోసాను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఈ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 1వేయి 873 మంది రైతు కుటుంబాలకు 93 కోట్ల 60లక్షల భీమా పరిహారం చెల్లించడం జరిగిందన్నారు.

**రైతు రుణమాఫీ..** రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని అగస్టు 3 నుంచి పున:ప్రారంభించి పూర్తి చేయాలని సిఎం కేసిఆర్ నిర్ణయించడం జరిగిందన్నారు. ఇప్పటికి రుణ మాఫీ పోను మరో 19 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేయడం ఉందని అన్నారు. వచ్చే 40 రోజుల్లో రుణమాఫీ ప్రకీయాను ప్రభుత్వం పూర్తి చేస్తాం అన్నారు.

**విద్యుత్ రంగం..** వ్యవసాయంతో పాటు అన్ని రంగాలకు నిరతంరాయంగా 24గంటలు ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్న దేశంలో ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సెస్ అధ్వర్యంలో వ్యవసాయ బావులకు ప్రతి నెల 27 కోట్ల రుపాయాలు వెచ్చించి 24గంటల నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందజేయడం జరుగుతుందని అన్నారు.

**అతి పెద్ద ఆక్వాహబ్ ..** తెలంగాణ మత్స్య రంగంలో సరికొత్త అధ్యాయం మొదలు కానుంది అన్నారు. ఇప్పటికే చేప పిల్లల ఉచిత పంపిణితో మత్స్య రంగం దశ దిశలు మార్చిన తెలంగాణ ప్రభుత్వం మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని అన్నారు. రాజరాజేశ్వర జలాశయం కేంద్రంగా 2వేల కోట్ల భారీ పెట్టుడితో 10 వేల మందికి ఉపాధినిచ్చేలా మధ్యమానేరులో 366 ఎకరాల విస్తర్ణంలో అతి పెద్ద అక్వాహబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుటంన్నామని అన్నారు. 5వేల మంది స్ధానికులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అన్నారు. అక్వాహబ్‌ను జిల్లాలో కొత్తగా రానున్న రైల్వే ప్రాజెక్టుతో అను సంధానం చేయనున్నమని అన్నారు.





**జలవిప్లవానికి తోడు మరో నాలుగు విప్లవాలు ..** తెలంగాణ జీవరేఖ కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలో జల విప్లవంతో పాటు అనుసంధానంగా మరో నాలుగు విప్ల వాలు హరిత విప్లవాలు, గులాబీ, నీలి, క్షీరా విప్లవం రావడం జరుగుతుందని అన్నారు.

**మిషన్ కాకతీయ..** జిల్లాలో నాలుగు దశల క్రింద ఇప్పటివరకు 102 కోట్ల 79 లక్షల రుపాయలతో 294 చెరువుల పనులు పూర్తయ్యాయి అని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లలో మానేరు వాగుపై 11 మూల వాగుపై 13 చెక్ డ్యాం మొత్తం 24 చెక్ డ్యాంలను 155 కోట్ల రుపాయలతో చేపట్టామని అన్నారు. 8 చెక్కు డ్యాం నిర్మాణాలు పూర్తయ్యాయి అని అన్నారు. 12 చెక్ డ్యాం పనులు 90శాతం మేర పూర్తయ్యాని అన్నారు.

**ఇంటింటికి త్రాగు నీరు ..** ఖీలి బిందెలతో కిలో మీటర్ల కొద్ది ప్రయాణాలు ట్యాంకర్ల దగ్గర నీటి యుద్ధాలను తాగు నీటి తండ్లాటలను సమూలంగా రుపుమాపిన మరో విప్లవం మిషన్ భగీరథ, స్వతంత్ర భారత చరిత్రలో స్వచ్ఛమైన మంచి నీళ్లను ప్రజల ప్రాథమిక హక్కుగా అమలు చేసి ఇంటింటికి మంచి నీళ్ల అందించడం జరగుతుందుని అన్నారు.

**డబుల్ బ్రెడ్ రూం ఇండ్లు ..** జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల 443ఇండ్ల నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. తంగళపల్లి మండలం మండెపల్లి శివారులో సిరిసిల్ల పట్టణ లబ్ధిదారులకు 27 ఎకరాల్లో సుమారు 87 కోట్ల 67 లక్షల రూపాయాలతో నిర్మించిన 1320 డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్ధిదారులకు పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. రగుడు శాంతినగర్, పెద్దూరులోని 792 ఇండ్లను త్వరలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు.

**గృహ లక్ష్మి..** ఇండ్లను నిర్మించుకునే పేదలకు ప్రభుత్వం తరుపున మూడు లక్ష రుపాయల చొప్పున ఆర్ధిక సహాయం అందించే గృహలక్ష్మి పథకాన్నికి దరఖాస్తులను స్వీకరిచండం జరుగుతుందని అన్నారు. తొలి విడుతలో నియోజకవర్గంలో 3వేల ఇండ్ల చొప్పున లబ్దిదారులకు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న వారికి శిథలావస్థలో ఇండ్లున్న వారికి పథకం ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

**మహిళ సంక్షేమం..** మహిళ సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే అదర్శంగా నిలుస్తుందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 22వేల 95 మంది లబ్ధిదారులకు 201కోట్ల లక్ష 61 వేల రుపాయల అర్ధిక సహాయం అందిచడం జరిగిందని అన్నారు.

**వైద్య ఆరోగ్య రంగం..** సిరసిల్ల నర్సింగ్ కాలేజి తోడుగా ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేసుకొని తరగతులను ప్రారంభించుకోన్నం అన్నారు. జనరల్ ఆసుపత్రిలో అన్ని విభాగాలకు చెందిన వైద్యులు స్ధానికంగా ఉంటూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సూపర్ స్పెషాలిటి వైద్య సేవలు అందిస్తున్నారు.

**వృద్దులకు బాసటగా డేకేర్ సెంటర్ ..** మలి సంధ్యలో ఉన్న వృద్ధులకు ఆత్మగౌరవంతో బ్రతికేలా రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో డేకేర్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తంగళ్ళపల్లి మండలం మండెపల్లి గ్రామంలో నిర్మించిన వృద్ధాశ్రమం ఇటివలే ప్రారంభించుకోవడం జరుగిందన్నారు.

**ఎడ్యుకేషన్ హబ్‌గా సిరిసిల్ల ..** విద్యతోనే భవితకు పునాది, భావితరాలకు పురోగతి అన్న నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని జిల్లాలో ఐటిఐ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల జెన్టియి ఇంజనీరింగ్, కళాశాల డా బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ వైద్య కళాశాల, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ శిక్షణ పరిశోధన కేంద్రంతో రాజన్న సిరిసిల్ల ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందని అన్నారు.

**నేతన్నకు చేయిత ..** నరాలను పోగులుగా చేసి రక్తాన్ని రసాయనంగా రంగరించి అధ్భుతమైన నాగరికతను మనిషికి నేర్పిన నేతన్నలకు ప్రభుత్వ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. పెద్దూరు లో 60 ఎకారలలో 174 కొట్లతో అపెరల్ పార్కు పనులు, 88 ఎకరాల స్ధలంలో 388 కొట్లతో వివింగ్ పార్కులను మౌళిక సదుపాయల కల్పన చేయడం జరిగిందన్నారు.

**శాంతి భద్రతలు..** శాంతి సామరస్యం వెల్లివిరిసిన సమాజంలో మాత్రమే వికాసం సాధ్యమవుతుందని ప్రభుత్వం గట్టిగా నమ్ముతుందని అన్నారు. జిల్లాలో పోలీస్ యంత్రంగం శాంతి భద్రత పరిరక్షణలో ముందుకు సాగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదలలో గాయపడిన వారికి రక్షించాలనే ఉద్ధ్యేంతో రాష్ట్రంలోనే మొదటి సారిగా సిఆర్‌పి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మానకొండురు ఎమ్మెల్యే రసామయి బాలకిషన్, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్‌టిసి బస్సులో సిసి కెమెరాలు

మొదటి పేజి తురువాయి..

**బస్సుల్లో భరోసాతో అర్‌టిసి, పాఠశాల బస్‌లో సిసి అర్‌టిసి బస్సులో సిసి కెమెరాలు ఏర్పాట్లు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: జిల్లాలో మహిళా భద్రతకు వినూత్న కార్యక్రమాలు చేపడుతూ మహిళలకు భరోసాగా నిలిస్తున్న జిల్ల పోలీస్ యంత్రగాం కృషి చేస్తుందని మంత్రి కేటిఆర్ అన్నారు. మంగళవారం సమీకృత కార్యాలయంలో బస్‌లో అర్‌టిసి, స్కూల్‌బస్సులో సిసి కెమారాలను మంత్రి కేటిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్దించక ప్రభుత్వం మహళిల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 77 అర్‌టిసి, పాఠశాల బస్సులలో సిసి కెమెరాలు ఏర్నాటు చేయడం జరుగిందన్నారు. మహిళ రక్షణ కోసం పోలీస్ శాఖ అధ్వర్యంలో షీటీం అధ్వర్యంలో జిల్లలో మహిళలకు మరింత భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. బస్సులో ప్రయాణికుల పూర్తి రక్షణతో ప్రయాణిచేందుకు బస్‌లో భరోసా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండురు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, టిపిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్, జిల్ల కలెక్టర్ అనురాగ్‌జయంతి, నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్, జిల్ల ఎస్పి అఖిల్ మహాజన్, అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి ఉదయ్ రెడ్డి, నాగేంద్ర చారి, పట్టణ సిఐ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రేకొండ వాటర్ ప్లాంట్ పునరుద్దరణకు నోచుకోదా ?

మొదటి పేజి తురువాయి..

గ్రామస్థులకు శుద్దజలమైన మినరల్ వాటర్‌ను అందించాలనే మంచి ఆలోచనతో ఏర్పాటు చేసిన రేకొండ వాటర్ ప్లాంట్ మూతపడటానికి కారణం ఎవరు ? అట్టి ప్లాంట్‌కు సంబంధించిన యంత్రాలు, సామాగ్రి ఎక్కడ ఉన్నాయి ? నాటి నుండి నేటి వరకు లెక్కలు ఎవరు తేల్చాలి, లెక్కలు ఎవరు అప్పగించాలని రేకొండ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ మోర ప్రవీన్‌కుమార్ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా మూతపడటానికి కారణాలు చెప్పాలని, గ్రామస్థులు మినరల్ వాటర్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ తతంగానికి అప్పటి కమిటీ సభ్యులు పూర్తి బాధ్యత వహించి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## మాటలలో మాత్రమే అభివృద్ధి చేతల్లో ఏమి లేదు

మొదటి పేజి తురువాయి..

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మాటల్లో మాత్రమే అభివృద్ధి, చేతల్లో ఏమి లేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రసంగాలు ప్రగతికి నివేదికగా భావిస్తామని, సిఎం కెసిఆర్ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రసంగాలు వింటే ఆశ్చర్యం కలిగిస్తున్నాయని జీవన్‌రెడ్డి అన్నారు. ప్రసంగంలో చెప్పిన ప్రగతిలో పదిశాతం కూడా వాస్తవం లేదని వివరించారు. రోళ్లవాగు ప్రాజెక్టు వ్యయం ఆరేళ్లలో రూ.60 కోట్లు నుండి 130 కోట్లకు పెరిగింది కానీ, పూర్తి కాలేదన్నారు. కనీసం గేట్లు ఏర్పాటు చేయలేకపోతున్నారని, ఆయకట్టు స్థిరీకరణకు ఉపయోగపడే రోళ్లవాగును కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. సూరమ్మ చెరువుకు మంత్రి హరీష్‌రావు ప్రారంభించి రూ.60 కోట్లతో టెండర్ ప్రక్రియ పూర్తి చేసినా నేటికి పూర్తి చేయలేదని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే ఇబ్రహీంపట్నం మండలంలో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. పది కోట్లతో పూర్తయ్యే కొడిమ్యాల మండల పోతారం పెద్ద చెరువు ప్రాజెక్టు కూడా నిలిచిపోయిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే సంక్షేమ కార్యక్రమాలు కూడా ఆధారమైన రేషన్‌కార్డుల ప్రక్రియను నాలుగేళ్లుగా నిలిపివేశారన్నారు. ఏ సంక్షేమ పథకం లబ్దిపొందాలన్నా రేషన్‌కార్డు ఆధారం అని వివరించారు. గృహలక్ష్మి పథకం కింద అర్హులైన వారు కూడా రేషన్ కార్డు లేక ధరఖాస్తు చేసుకోలేక పోయారన్నారు. రెండు నెలల్లో ఎన్నికల ప్రక్రియ ఆరంభం కానుందన్నారు. బిసిలకు బిసి బంధు ఇస్తామంటూ ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో చూడాలన్నారు. మొదటి నాలుగేళ్లు నేను నా కుటుంబం సంక్షేమం కోసం పనిచేశాను మిగిలిన సమయంలో ప్రజలకోసం చేస్తా అనేది కెసిఆర్ సిద్దాంతంగా కనబడుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేస్తే, నేడు అమ్ముతున్నారు. కెసిఆర్ మరోసారి అధికారంలోకి వస్తే భూములు లాక్కుంటాడని, మీ కోసమే అప్పులు చేస్తున్న అని, మీ భవిష్యత్ కోసం తాగుమని చెప్తున్న అని అంటాడని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ప్రతి ఆలోచన వెనుక ఒక మర్మం ఉంటదని అన్నారు. 2022-23 దళితులకు దళితబంధు కోసం కేటాయించిన రూ.17,700/- 2023-24లో కేటాయించిన మరో రూ.17700/- కోట్లు ఖర్చు చేసి ఓట్లు అడగాలన్నారు. స్వంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాల కోసం 2022-23లో రూ.12 వేల కోట్లు, 2023-24 బడ్జెట్‌లో కేటాయించిన రూ.12 వేల కోట్లు ఖర్చు చేసేదాకా ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ముస్లింలకు 5 శాతం అమలు చేసినం అని గుర్తు చేశారు. బలహీనవర్గాలకు 25 శాతం నుండి 40 శాతం పెంచాల్సిన అవసరంం ఉందని అన్నారు. ఇకనైనా నిర్మాణాత్మకంగా వ్యవహరించి, ప్రజా సంక్షేమానికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పిసిసి ప్రచార కార్యవర్గ సభ్యులు గిరినాగభూషణం, బండ శంకర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్, పుప్పాల అశోక్, జగిత్యాల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జున్ను రాజేంధర్, పిసిసి ఎన్‌ఆర్‌ఐ కన్వీనర్ చాంద్‌పాషా, బి రాజేష్, మామిడిపల్లి మహిపాల్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## టీఎస్ ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



టీఎస్ ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డీఈలు విజయేందర్‌రెడ్డి, రాజం, తిరుపతి, చంద్రమౌళి, గోపీకృష్ణ, కాళిదాసు, ఎస్ఏఓ రాజేశం, పీఓ చంద్రయ్య, ఏఓలు, ఏడీఈలు, ఏఈలు, అన్ని యూనియన్ల అసోసియేషన్ల నాయకులు, మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు

## ఘనంగా కోరా జన్సాన్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:



నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థులు విద్యానగర్ వీధుల్లో మారుమ్రోగేభరతమాత నినాదాలతో ప్రభాత భేరిలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ మహిపాలరెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం, హరికృష్ణ, వంగల సంతోషరెడ్డిలు జెండాను ఎగురవేశారు.



## ప్రశాంత్ భవన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:

అనాధ పిల్లలకు ఆశ్రయం ఇస్తున్న రామడుగు మండల పరిధిలోని వెలిశాల గ్రామంలోని ప్రశాంత్ భవన్‌లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ సిరీల్, అనూష, కోమలి, అనాధ ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరించిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం కరీంనగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో సుడా వైస్ చైర్మన్ సేవా ఇస్లావత్, సుడా సభ్యులు తోట మధు, వొల్లాల శ్రీనివాస్, నేతి రవి వర్మ, ఉదారపు మారుతి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాతరాజు యాదగిరి, చొక్కారపు చంద్రం, విలాకర్, సుడా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బ్లూబెల్స్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:



కరీంనగర్‌లోని స్థానిక హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో మంగళవారం దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. పాఠశాల ప్రాంగణం అంతా మూడు రంగుల జెండాలు, బెలూన్లతో అందంగా అలకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగా సునీత మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు అంతా కలిసి హనుమాన్ నగర్, గణేష్ నగర్ పురవీధుల్లో ప్రభాత్ బేరి కార్యక్రమం నిర్వహించారు.

## జాతీయ జెండా ఎగురవేసిన కటకం లోకేష్

కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:



కరీంనగర్ పట్టణం బుట్టి రాజారామ్ కాలనీలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు బీజేపీ మీడియా సెల్ కన్వీనర్ కటకం లోకేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను కటకం లోకేష్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి సురేష్, గడ్డం సందీప్, కమల్, సుధమళ్ల నాగరాజు, కొంపల్లి సందీప్, అలుగు కార్తీక్, మునీష్వ ప్రేమ్, మహేష్, లడ్డు, బన్నీ, శివ, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## అచీవర్స్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:



స్థానిక కోతి రాంపూర్‌లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా విద్యార్థులు మొదటగా ప్రభాత్ బేరి నిర్వహించి, స్వతంత్ర సమరయోధుల యొక్క వేషధారణలతో అలరించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సిహెచ్. వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేయగా, ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి జాతీయ పతాకావిష్కరణ గావించారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థలో జెండా ఆవిష్కరించిన పొన్నం అనిల్

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



జిల్లా గ్రంధాలయ సంస్థలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుల వారి త్యాగాలను స్మరించుకున్నారు. విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్రపై ఉపన్యసించారు. పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్స్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ కార్యదర్శి సరిత, సిబ్బంది మల్లయ్య, సరిత, గౌతమి, రాజమల్లయ్య, పవన్, రవి, శివ, బీఆర్ఎస్ నాయకులు నరేష్‌రెడ్డి, పరుశరాం, బొంకూరి మోహన్, పొన్నం శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ ముగింపు, నా మట్టి నా దేశ ప్రోగ్రాం, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం ఎదుట ఏరాపటు చేసిన జాతీయ పతాకాన్ని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డి.శంకర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, పుల్లెల పవన్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, స్థానిక కార్పొరేటర్ బండ సుమ రమణారెడ్డి, నాయకులు కటకం లోకేష్, బొంతల కళ్యాణ్, బల్బీర్ సింగ్, పుప్పాల రఘు, వరాల జ్యోతి, మామిడి చైతన్య, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బస్ స్టేషన్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బస్ స్టేషన్ కరీంనగర్ ఆవరణలో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశానికి స్వాతంత్ర్యము తీసుకువచ్చిన మహనీయుల సేవలను కొనియాడుతూ వారికి నివాళులు అర్పించారు. అనంతరం సంస్థ ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో పాటు ఇటీవల ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయుటకు నిర్ణయించిన విషయమై ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో హుజురాబాద్ డిపోకు చెందిన మహిళా సెక్యూరిటీ కానిస్టేబుల్ కె.శారదను అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఎన్.సుచరిత, డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఆపరేషన్స్) ఎన్.చందర్‌రావు, డిప్యూటీ రీజనల్ మేనేజర్(మెకానికల్) కె.సత్యనారాయణ, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్, కరీంనగర్ జోన్ విలాస్‌రెడ్డి, డిప్యూటీ అకౌంట్స్ కరీంనగర్ జోన్ స్వప్న కుమారి, అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవతిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:



76వ స్వాతంత్ర్య దినోత్సవం, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగింపు వేడుకలను పురస్కరించుకొని భగవతి పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ముందుగా పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి జెండా ఎగురవేసి వందనం సమర్పించగా, కార్యక్రమాన్ని ప్రభాత బేరితో ప్రారంభించారు.

# గల్లిగల్లీలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

కోరుట్ల, ప్రభాతవార్త



దేశానికి స్వాతంత్ర్య వచ్చి 77సంవత్సరాలు గడిసిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని గల్లిగల్లీల్లో మువ్వన్నెల జెండా ఎగిరింది. ఈ సందర్భంగా టీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఎమెమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్, పలు వార్డులో కుల సంఘాల్లో టీఆర్ఎస్ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జువ్వాడి నర్సింగరావు, బీజేపీ ఆధ్వర్యంలో దాసరి రాజశేఖర్‌పాటూ పలు యువజన, కుల సంఘాలతో పాటూ ప్రతి ఇంటిపై ప్రజలు స్వచ్ఛందంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ రాజేశ్వర్, పోలీసు స్టేషన్‌లో సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్, ఎమ్మార్సీలో ఎంఈఓ నరేశం, ఆర్టీసీ డిపోలో మేనేజర్ ప్రసూన్నలక్ష్మీలతో పాటూ పలు వార్డులో ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు పతాకావిష్కరణ చేశారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేశాధారణలో ప్రధాన పురవీధుల్లో ఊరేగింపుగా చేసిన నృత్యాలు ఎంతాగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కుల, యువజన సంఘాల నాయకులు, పలు పాఠశాలల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




## రక్తదానం చేసిన యువకుడు

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 15 :



అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉన్నవారికి రక్తదానం చేసి ఆకుటుంబానికి ఆపద్భాందవుడిగా నిలుస్తూ న్నాడు. వివరాల్లోకి వెళితే వీణవంక మండలం ఏలుబాక గ్రామానికి చెందిన ఉట్ల స్వామిదాస్ కూతురు స్వర్ణలత అనే యువతికి సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న ఆమెకు అత్యవసరంగా రక్తం అవసరం ఉన్నందున సమాచారం మేరకు మానకొండూర్ మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన కనకం నరేష్ అనే యువ నాయకుడు కరీంనగర్ ఆసుపత్రికి చేరుకుని మంగళవారం రక్తదానం చేశాడు. అత్యవసరంలో ఉన్న వారికి కనకం నరేష్ నేటికి 9సార్లు రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర వేళలో రక్తం అవసరం ఉన్నవారికి తనవంతుగా రక్తదానం చేయడమే లక్ష్యమన్నాడు. రక్తదానం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న కనకం నరేష్‌ను పలువురు ప్రజాప్రతినిధులు మండల ప్రజలు అభినందించారు.

## కరీంనగర్ వార్త యూనిట్ ఆఫీస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

కరీంనగర్, ప్రభాతవార్త :



## కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 15 :



మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన రాధారపు పోచయ్య(55)వ్యక్తి కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు మానకొండూర్ సీఐ రాజకుమార్ తెలిపారు. మృతుడు పోచయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులు ఎన్ని తిరిగిన కడుపులో నొప్పి తగ్గకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుని మృతిచెందినట్లు మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

## మానకొండూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 15 :



మండలంలోని వివిధ గ్రామాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలోని వాడవాడల్లో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తాహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ రాజు, మానకొండూర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజ్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సులోచన, ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు కళాశాళలో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. మానకొండూర్, ఊటూర్, దేవంపల్లి గ్రామాలలో సొసైటీ సంఘం అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి, ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, లతాప్రభాకర్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ నాయకులు సుగుణాకర్‌రావు, బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం జాతీయ జెండాను ఎగురవేశారు. గ్రామాలలోని పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురువేసి వేడుకలు నిర్వహించారు. కరీంనగర్ డేయిరీ పాల ఉత్పత్తుల సంఘం గ్రామాలలోని ఎంపీఐ అధ్యక్షుల ఆధ్వర్యంలో, వెల్ది లక్ష్మీపూర్ బిఎంసియులో జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడకలు మంగళవారం రోజున ఘనంగా జరిగాయి. రెవెన్యు కార్యాలయంలో తహశీల్దార్ ఇప్ప నరేందర్, మండల పరిషత్‌లో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సామల రాజేష్, సింగిల్‌విండోలో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, ఐకేపీలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, గ్రామపంచాయితీలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, రైతు వేదికలో, మండల విద్యాశాఖ కార్యాలయంలో, కస్తుర్బా గాంధీ పాఠశాలలో, గ్రంథాలయంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో, ట్రాన్స్‌కో శాఖలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ప్రైవైట్ పాఠశాలల్లో, వివిధ పార్టీ కార్యాలయాల్లో, వివిధ ప్రజా సంఘాలు, ఆటో యూనియన్ నాయకులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గీకురు రవీందర్, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, ఐకేపీ ఏపీఎం మట్టెల సంపత్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపిటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి ద్విచక్ర వాహనం అందజేసిన సుడ చైర్మన్ జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 15 :



77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కరీంనగర్‌లో నిర్వహించిన వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ద్విచక్ర వాహనాలను మంగళవారం అందజేశారు. మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన మల్లం శ్రీచరణ్ అనే వికలాం గుడికి ద్విచక్ర వాహనం (జుపిటర్)ను సుడా చైర్మన్ జీవీ. రామకృష్ణారావు చేతుల మీదుగా ద్విచక్ర వాహనం అందజేయడం జరిగింది. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జీవీ.రామకృష్ణారావు, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్‌కు సర్పంచ్ మల్లం దీపలక్ష్మణ్, ఉపసర్పంచ్ సంపత్‌రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గాజుల ధర్మేందర్, అంబేడ్కర్ యువజన సంఘ నాయకులు (టీఆర్ఎస్)మల్లం రామకృష్ణ, అనిల్, మల్లం హరీష్, గట్టు గాజుల హరీష్, బుంగ రాజు, మల్లం ధర్మతేజ పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరిన సిపిఐ నాయకుల అమరణ నిరాహార దీక్ష

ఓదెల, ప్రభాత వార్త:

భారత కమ్యూనిటి పార్టీ మండల కార్యదర్శి కోడెం స్వామి, రాకేష్ లు చేపట్టిన అమరణ నిరాహార దీక్ష రెండో రోజుకు చేరగా ఓదెల జడ్‌పిటిసి గంట రాములు యాదవ్ మంగళవారం దీక్ష శిబిరంలో కూర్చొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిత్రులు స్వామి, రాకేష్ లు చేపట్టిన అమరణ నిరాహార దీక్ష ఒక బృహత్తరమైన కార్యక్రమం అని, వారిని అభినందిస్తూ పేదవాళ్ళకు, దళితులకు, బహుజనులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందన్నారు. నాడు ఆర్టీసీ కార్మికుల చేసిన ఉద్యమంలో ఎంతో మంది అమరులైన ప్రభుత్వం దిగి రాలేదని, ప్రభుత్వానికి ఎన్ని ప్రాణాలు పోయిన వారి వైఖరి మార్చుకోదని, మార్చుకోకుండా వారి నియంతృత్వాన్ని, అహంకారాన్ని ప్రజలపై రుద్దుతుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో మనమనందరం భాగస్వాములై తెలంగాణ తెచ్చుకున్నామని, కాంగ్రెస్ ఎస్‌సి సబ్ ప్లాన్ తీసుకువచ్చి ఎస్‌సి సబ్ ప్లాన్ ద్వారా ఎస్‌సిలకు ఎస్‌సి కార్పొరేషన్ ఏర్పాటు చేసిం దన్నారు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సర కాలంలో సుమారు 22 లక్షల చిల్లర బడ్జెట్ ను ప్రభుత్వం ప్రవేశ పెట్టి అందులో 15 శాతం ఎస్‌సిలకు, 6 శాతం ఎస్‌టిలకు అంటే 21 శాతం నాలుగున్నర లక్ష కోట్ల రూపాయలు ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ కు సంబంధించి డబ్బులు అన్ని ఆ వర్గాల ప్రజలకు దళిత బంధుగా ప్రకటించిందని, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు గొప్పగా చెప్పుకుంటున్నారన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు అని చెప్పి ఎన్నికల ప్రజాధనాన్ని అప్పనంగా ఓట్ల కోసం పంచడమే తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు.



# జగిత్యాల వార్త

## భారత్ సురక్ష సమితి సభ్యులను ఘనంగా సన్మానించిన ముదిగంటి రవీంధర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



భారత్ సురక్ష సమితి నాయకులను బిఎస్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఎమర్జెన్సీ సమరయోధుల సన్మానించిన ముదిగంటి రవీంధర్ రెడ్డి మాట్లాడుతూ సమరయోధుల జీవితాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలి అన్నారు.స్వాతంత్ర్య స్ఫూర్తి భావితరాలకు అందివ్వాలన్నదే ముఖ్య ఉద్దేశమని చెప్పారు.ఎమర్జెన్సీ ఉద్యమంలో పనిచేసిన బిఎస్ఎస్ సభ్యులను ఈరోజు సన్మానించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద త్రివర్ణ పతకాన్ని ఎగురవేయాలన్నారు.అమరులైన వారి త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకొని దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు.భారత స్వాతంత్ర్య సంగ్రామం,ఉద్యమవీరుల స్ఫూర్తిని ఘనంగా చాటేలా కేంద్ర ప్రభుత్వం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసీఎస్ రాజు,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,నారెందుల శ్రీనివాస్,గదను భూమన్న,ఎండి శమియుద్దీన్,బసెట్టి ప్రభాకర్, దుబ్బరాజం,ప్రసాద్‌రావు,శీలా గంగారాం, కొత్తకొండ బాలన్న,సంతోష్‌రావు,బోగ దేవన్న, బొందుకూరి శ్రీనివాస్,సిరిపురం గంగారాం, వేముల పోచమల్లు,వనమాల సత్యనారాయణ, రాములు, నరేంధర్,అరుణ్,నతీష్,బిట్టూ,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



స్వాతంత్ర్య భారతావనిలో తెలంగాణ ప్రజలకు సమన్యాయం అందాల్సి ఉందని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ మహంకాళి రాజన్న అన్నారు.మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా రాజన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా మహంకాళి రాజన్న మాట్లాడుతూ స్వతంత్ర్య భారతదేశంలో ప్రజలకు స్వాతంత్ర్యం దొరికినా తెలంగాణలో ప్రజలకు స్వాతంత్యం లేదనే ఆరోపణలు చేశారు.ప్రజలందరికీ స్వతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు రాజన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమానారాయణ రెడ్డి,నిజామాబాద్ పార్లమెంట్ సంయుక్త కార్యదర్శి కొండ శ్రీధర్,పట్టణ టిడిపి నాయకుడు అక్కినపెల్లి కాశీనాథం,రాష్ట్ర నాయకుడు జున్ను మల్లయ్య,పార్లమెంట్ నాయకుడు అఖిల్,రాష్ట్ర సోషల్ మీడియా అరిగెల గంగారెడ్డి,జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు భూమారెడ్డి,ప్రధాన కార్యదర్శి కొల్లూరి ప్రసాద్‌రావు,మొర గణేష్,రాయికల్ పార్టీ అధ్యక్షులు,మారంపెల్లి సాయిలు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రూ.10 వేల స్టడీ మెటీరియల్ వితరణ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం అనంతారం మండలం యూపిఎస్‌కు చెందిన విద్యార్థులకు స్థానిక డీలర్ భాస్కరరావు రూ.10 వేల విలువ చేసే ఆల్ ఇన్ వన్ బుక్స్,అట్లాస్ బుక్స్,కంపాక్ట్ బాక్స్,స్కూల్ బ్యాగ్‌లు,డ్రాయింగ్ బుక్స్,ఆట వస్తువులు,పెన్సిల్ బాక్స్ అందించగా,సోమవారం జరిగిన స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు.తాను అందుబాటులో లేనప్పటికీ విద్యార్థులకు అవసరమైన సామాగ్రి ఇవ్వాలని తన సేవా గుణంతో గ్రామస్తుడు సత్యనారాయణ రావు ద్వారా రూ.10 వేలు విలువగల స్కూల్ సామాగ్రి అందించారు.పేద విద్యార్థులకు సహాయం అందించాలని భావించిన భాస్కర్‌రావు సత్యనారాయణరావు ద్వారా రూ.10 వేల పుస్తకాలు,ఇతర సామాగ్రి పంపిన భాస్కర్‌రావుకు యూపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ జెండా ఎగరవేయగా,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,తాహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కృష్ణచైతన్యరెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిపి చిట్టిబాబు,జాతీయ జెండాను ఎగరేశారు.అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖ అధికారులు,వివిధ కూడళ్లలో రాజకీయ పార్టీ నాయకులు,కుల సంఘ భవనాలలో కుల సంఘం నాయకులు ఎగురవేశారు.ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేస్తూ నినాదాలు చేశారు.కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పాలాభిషేకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామం నుండి గోవిందుపల్లి గ్రామం వరకు ఒక కోటి రూపాయలతో బిటి రోడ్డు మంజూరు చేసినందుకు రాపల్లి గ్రామ రైతులు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు,సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు,ఎంపి వెంకటేష్‌నేతల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య,జెడ్పిటిసి గోస్కుల జలేందర్,ప్యాక్స్ చైర్మన్ సుంకిసాని రాజసుమన్‌రావు,ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,ఎఎంసి వైస్ చైర్మన్ కె.లింగారెడ్డి,ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మారంపెల్లి బాబు,సర్పంచ్ నల్లా శ్యామ్,ఎంపిటిసి మంజులరవీంద్రరావు,ఉప సర్పంచ్ గండ్ర సత్యంరావు,ఎక్స్ ఎంపిటిసి కొక్కుల భూమయ్య,ఎక్స్ సర్పంచ్ గుగ్గిళ్ల రాజమౌళి,బొడ్డు గోపాల్‌రావు,బత్తిని సత్యనారాయణ,గడుగు దావీదు,కొక్కుల శ్రీనివాస్,గ్రామ రైతులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు ప్లేట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన కళ్యాణ్

సైదాపూర్, ప్రభాత వార్త:



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సైదాపూర్ మండలం గుండ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తెలంగాణ జనవికాస స్వచ్ఛంధ సేవా సంస్థ ఫౌండర్, సెక్రటరీ లంకదాసరి కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్లేట్స్, వాటర్ బాటిల్స్ సంస్థ ద్వారా అందించారు. అనంతరం తెలంగాణ జనవికాస స్వచ్ఛంధ సేవా సంస్థ సెక్రటరీ లంకదాసరి కళ్యాణ్ మాట్లాడుతూ.... ఈ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ముఖ్యంగా ఈ సంస్థ గ్రామీణ విద్య, ఓటు హక్కు వినియోగం, మాదక ద్రవ్యాల నుండి యువతను కాపాడడం, పేదరిక నిర్మూలన అనే అంశాలపై హుస్నాబాద్, హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి మండలాలల్లో నిరంతరం పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అర్చన, గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీధర్, వార్డు సభ్యులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ యువకులు శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా వాసికి జ్యోతిష్యంలో డాక్టరేట్ ప్రధానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్ రామాలయంలో కమల జ్యోతిర్ వాస్తు నిర్వాకులు సింహాచలం శ్రీనివాసచార్యులు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జోతిష్యంలో ప్రొఫెషనల్ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది.వీరు గొల్లపల్లి మండలం తిర్మలాపూర్‌లో జన్మించి గొల్లపల్లి,పదవ తరగతి వరకు జగిత్యాలలో బిఏ పూర్తి చేసి పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో ఎంఎ జోతిష్యం,డిప్లొమా మ్యాడాన్ ఆర్కిటెక్ట్ కూడా చేసి,హైదరాబాద్‌కు చెందిన డా.మహేష్‌చందర్ గారి పర్యవేక్షణలో ప్రాగ్ జోతిష్య విశ్వావిద్యా పీఠం వారి పిహెచ్ డికోర్స్ ద్వారా జోతిష్యంలో డాక్టరేట్‌ను డా.శంకరమంచి రామకృష్ణ శాస్త్రి చేతుల మీదుగా,ఆచార్యుల సమక్షంలో డాక్టరేట్ డిగ్రీ పట్టా,మెడల్ సన్మానం పొందడం జరిగింది.మిత్రబృందం గ్రామ ప్రజలు పట్టణ వాసులు హర్షం వ్యక్తపరుస్తున్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త : ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలోని ప్రగతి విద్యా మందిర్ ఎలిగేడు మండల కేంద్రంలోని ఆర్చి లిటిల్ కిడ్స్ పాఠశాల దులికట్ట లోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గర్రెపల్లి సురేందర్ పద్మాకర్ ,రాజు,సిహెచ్ లింగమూర్తిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన దేశభక్తుల జీవిత చరిత్రను చదివి వినిపించారు. పాఠశాలల్లో విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.అనంతరం సీట్లను పంపిణీ చేసి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

## రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:

రైతులకు అందిస్తున్న దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకొని సకాలంలో తిరిగి చెల్లించాలని మల్యాల సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి అన్నారు. మంగళవారం విండో పరిధిలోని మల్యాల, తాటిపల్లి, బల్వంతపూర్, సర్వాపూర్, ముత్యంపేట, గుడుపేట గ్రామానికి చెందిన రైతులకు రూ. 44 లక్షలు రుణాలను అందజేశారు. ఈసందర్భంగా మట్లాడుతూ.... రైతులకు నాబార్డ్ ద్వారా గొర్రెలు పెంపకంతో పాటు పాల ఉత్పత్తికి పాడి పశువుల పెంపకం ద్వారా ఉపాధి పొందడం సింగిల్ విండో ద్వారా రుణాలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, సింగిల్ విండో డైరెక్టర్లు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి ఉపాధ్యక్షులు ఆసం శివ, సింగిల్ విండో సీఈవో మిట్టపల్లి గోవర్ధన్, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



డివిజన్ కేంద్రంలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో, ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణలో, ఖాదీ బండారి కార్యాలయంలో గాంధీ విగ్రహానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. అలాగే మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. అలాగే మెట్‌పల్లి కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి కంచె ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపాన చేశారు. అలాగే టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు పట్టణంలోని తన నివాస ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. అలాగే పట్టణంలోని పలు వార్డులలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి గీతాలాపాన చేశారు. అలాగే మెట్‌పల్లి ప్రైవేట్ హాస్పిటల్స్ మెనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్వర్యంలో అధ్యక్షుడు బెజ్జారపు శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే బిజెపి శ్రేణులు బిజెపి కార్యాలయ ఆవరణలో, ఎన్‌జె కాంప్లెక్ కార్యాలయ ఆవరణలో బిఎస్పి పట్టణాధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో ఆయా స,ంఘాల ఆధ్వర్యంలో సంఘ సభ్యులు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపాన చేశారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో, కళాశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలపాన చేశారు. కాగా విద్యార్థుల సాంస్కృతిక విన్యాసాలు, ఆటపాటలు, దేశ భక్తి పాటల ఆలాపన వీక్షకులను అలరించాయి. ఆయా కార్యక్రమాల్లో మెట్‌పల్లి సిఐ, ఎస్సైలు, మున్సిపల్ సిబ్బంది, మార్కెట్ కమిటి సిబ్బంది, ఖాదీ కార్యాలయ, ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది, టిఆర్ఎస్ నాయకులు, బిజెపి నాయకులు, కాంగ్రెస్ నాయకులు, ఆయా సంఘాల నాయకులు, యువకులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**మెట్‌పల్లి మండలంలో...**

మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో ప్రజాప్రతినిధులు మంగళవారం జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపాన చేశారు. అలాగే ఆయా సంఘాల ఆధ్వర్యంలో, యూత్ సంఘాల ఆధ్వర్యంలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ఆయా పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, వార్డు సభ్యులు, సంఘాల సభ్యులు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం మండలంలో...**

మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో ప్రజాప్రతినిధులు మంగళవారం జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపాన చేశారు. అలాగే ఆయా సంఘాల ఆధ్వర్యంలో, యూత్ సంఘాల ఆధ్వర్యంలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ఆయా పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, వార్డు సభ్యులు, సంఘాల సభ్యులు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో ప్రజాప్రతినిధులు మంగళవారం జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపాన చేశారు. అలాగే ఆయా సంఘాల ఆధ్వర్యంలో, యూత్ సంఘాల ఆధ్వర్యంలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ఆయా పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, వార్డు సభ్యులు, సంఘాల సభ్యులు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఉత్తమ ఉద్యోగి అవార్డులు అందజేత

మెట్‌పల్లి అర్బన్ / మల్లాపూర్ - ప్రభాతవార్త :



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ నుండి ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపికైన మల్లాపూర్ ఎస్సై నవీన్ కుమార్, మల్లాపూర్ గ్రంథాలయ అధికారి సునావత్ భీం రాజ్‌లకు రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చంద్రశేఖర్‌గౌడ్, జడ్పిచైర్మెన్ దావ వసంత, కలెక్టర్ యాస్మిన్ బాషా, ఎమ్మెల్యేలు డా.సంజయ్‌కుమార్, సుంకె రవిశంకర్‌లు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు అందు కున్న మల్లాపూర్ ఎస్సై నవీన్‌కుమార్, మల్లాపూర్ గ్రంథాలయ అధి కారి సునావత్ భీంరాజ్‌లకు పలువురు అభినందనలు తెలిపారు.

## కెనరాబ్యాంక్ విద్యాజ్యోతి పథకం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని మొగిలిపేటలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ఎస్సి, ఎస్టి మెరిట్ బాలికలు ఆరుగురికి కెనరా బ్యాంక్ విద్యాజ్యోతి పథకం ద్వారా రూ.22500ల విలువ గల స్కాలర్‌షిప్‌లను బ్యాంక్ మేనేజర్ అంగోత్ అశోక్, అసిస్టెంట్ మేనేజర్‌లు మధుసూదన్, గుగులోత్ నరేష్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు, పాఠశాల హెచ్‌ఎం తోట లింగన్న, జంగ గంగాధర్, ఉపాధ్యాయులు రెహమాన్, భూమేష్, విడిసి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఈనెల 17న మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాతా ఆలయం ఆవరణలో మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి వైద్య శిబిరంను నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సదావకాశాన్ని పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇట్టి శిబిరంకు హాజరయ్యే వారు తమ ఆధార్ కార్డు కాపీ, రేషన్ కార్డు కాపీలను వెంట తీసుకుని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, సభ్యులు తోట శ్రీనివాస్, క్యాతం సురేష్‌రెడ్డి, కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, మార్గం రాజేశ్వర్, ఆకుతోట రాజేష్, బైరి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ అధ్యక్షుడికి ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ నూతన అధ్యక్షుడిగా ఇటీవల రెండవసారి ఎన్నికైన డా.బెజ్జారపు శ్రీనివాస్‌ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావులు మంగళశారం శాలువతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ కార్యాలయం ముందు డా.బెజ్జారపు శ్రీనివాస్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అంగన్‌వాడీ టీచర్ గా నాలుగోసారి ఎంపికైన స్వప్న

మల్యాల, ప్రభాత వార్త:



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మల్యాల మండల కేంద్రంకు చెందిన అంగన్‌వాడీ టీచర్ ఉత్తమ టీచర్ గా ప్రశంసలు అందుకున్నారు. మల్యాలలోని బిసి కాలనీ కు చెందిన 10వ అంగన్‌వాడీ సెంటర్ నిర్వహిస్తున్న చిప్ప స్వప్న ఇప్పటి వరకు మూడుసార్లు ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా ప్రశంసలు అందుకోగా 4వ సారి కూడా ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా ఎంపికైంది. ఈ మేరకు జగిత్యాల ఖిలగడ్డలో జరిగిన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వప్నకు రాష్ట్రమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి నరేష్, సిడిపివో నరసింగరావు పాల్గొన్నారు.

## జాతీయ జెండాతో బిజెపి శ్రేణుల పాదయాత్ర

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా మహోత్సవం, మేరి మట్టి మేరి దేశ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో బిజెపి శ్రేణులు జాతీయ జెండాలు చేత పట్టుకుని మంగళవారం రహదారిపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన పోరాట యోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలని కోరారు. యువత వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుని దేశాభివృద్ధికి తోడ్పాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుకేందర్‌గౌడ్, సునీత, ప్రభాకర్, రమేష్, నవీన్, మీనా, రంజిత్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె(ఐజెయు) ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టియుడబ్ల్యుజె(ఐజెయు) ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద గల మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ప్రెస్‌క్లబ్ ప్రింట్ మీడియా అధ క్షుడు జాతీయ జెండాను మంగళవారం ఎగురవేసి జాతీయగీతాలాపాన చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు దాసం కిషన్, ఉపాధ్యక్షులు మాసుల ప్రవీణ్, మహ్మద్ అజీమ్, సంయుక్త కార్యదర్శులు జంగం విజయ్, తరి రాజశేఖర్, కోశాధికారి అలాల రాజేష్, సభ్యులు రాజేష్, శ్రీనివాస్, గంట ఫిరోజ్‌ఖాన్, ఎస్‌కె సాజిద్, మహేందర్, కుర్ర రాజేందర్, మసూద్, దికొండ మురళి, ఎండి హైమాద్, యానం రాకేష్, ఎండి సాజిద్, పింజారి శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మండలంలో మువ్వెన్నల జెండాల రెపరెపలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద అలాగే వివిధ సంఘాల ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఎన్. శ్రీధర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కునారపు రేణుకా దేవి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ బి. యాకయ్య, వెలుగు కార్యాలయం వద్ద చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, ఓదెల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఆకుల ఉదయా దేవి, మండల కేంద్రంలో వికలాంగుల మండల సంఘం ఆధ్వర్యంలో, వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో కుల సంఘాల ఆధ్వర్యంలో, ఓదెలలో విశ్వ బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు రమేష్, బిఎస్పి కార్యాలయంలో వద్ద సదయ్య లు జాతీయ గీతం ఆలపించి జాతీయ జెండా జెండాలను ఎగురవేశారు. అలాగే తహశీల్దార్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. హరిపురంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సేవ విధికి హరిపురం సర్పంచ్ గుండేటి మధు యాదవ్ 11116 రూపాయలు అందజేశారు. పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఉన్నత పాఠశాల 30 మంది విద్యార్థులకు సాక్సులు, బూట్లను సర్పంచ్ పిట్టల సరిత రవి కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, జడ్పిటిసి గంట రాములు, తహశీల్దార్ బి. యాకయ్య, ఎంపిడివో జి. సత్తయ్య, ఎస్ఐ శ్రీధర్, పిహెచ్ డాక్టర్ సహబజ్ ఖాన్, నాయకులు ఆకుల మహేందర్, బోడకుంట చిన్నస్వామి, డాక్టర్ సతీష్, ఐరెడ్డి కిషన్ రెడ్డి, డాక్టర్ డి. రాజన్న, మండల కో ఆప్షన్ సభ్యులు షాహిద్ అలీ, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, బోడకుంట నరేష్, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, పోలోజు రమేష్, ఎండి. సర్వర్, సూత్రాల పోశాలు, రాచర్ల కుమార్, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :



77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలోని తమ సేవలు అందించిన అధికారులకు మంగళవారం ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ తానుపర్తి భానుప్రసాద్‌రావు చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా ప్రశంస పత్రాలు స్వీకరించిన మండల స్పెషల్ ఆఫీసర్ రంగారెడ్డి,ఎంపిడివో వేణుగోపాలరావు,మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి,ఏపీవో సదానందములకు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు,జూలపల్లి మండలాలలో 77వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని యువజన సంఘాల ముఖ్య కూడళ్ళు ప్రభుత్వ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఎంపిపిలు తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,కూసుమట్ల రమాదేవి,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వర్ణ,జూలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకటకృష్ణ,సింగిల్ విండో కార్యాలయాల్లో చైర్మన్లు విజయభాస్కర్‌రెడ్డి,వేణుగోపాలరావు,ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు నిస్సి క్రిష్టినా,సంపత్‌రెడ్డి,గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు సింధుజ,మాడ కొండల్‌రెడ్డి,సింగిరెడ్డి ఎల్లవ్వ,గొల్లె భూమేష్,కావేరి, ఐలయ్యయాదవ్ రెడ్డి సౌమ్య,దేవరనేని ప్రభావతి,కే.వెంకటేశ్వరరావు, దుగ్యాల శ్వేత,తంగేళ్ల స్వప్న,జాతీయ జెండాలను ఎగురవేసి సీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసమూర్తి,ఎంపిఓ అనిల్‌రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ సాయికృష్ణ,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక,కోఆప్షన్ సభ్యుడు ఖలీల్,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డిని,ఎంఈవో కవిత,ఎంపిటిసిలు ఆ రైలు సిసిలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్,జీవన్‌రెడ్డి,బొల్లం ప్రవీణ్,చంద్రమౌళి, శ్రీనివాస్, వెంకటేశ్వర్,వేణు,కుమార్,ఆయా పాఠశాలలో జాతీయ జెండాలలో ఎగురవేశారు.

## ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో,గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో,యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ వేడుకలను నాయకులు,అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రంగుల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. మండల పరిషత్ కారాలయంలో ఎంపీపీ నూనెటి సంపత్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జాహెద్ పాషా,పోలీసు స్టేషన్ లో ఎస్సై టి.శ్రీనివాస్,సింగిల్ విండో కార్యాలయాల్లో చైర్మన్‌లు చదువు రామచంద్రారెడ్డి,గజవెల్లి పురుషోత్తం,వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో నాగార్జున,పశువైద్య ఆసుపత్రిలో డాక్టర్ గండు సురేష్,ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ మహేందర్,ఐకెపి కార్యాలయలంలో ఏపిఎం కనకయ్య, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు,ఆయా గ్రామాల్లో సర్పంచులు,ఆయా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు,కళాశాలల్లో ప్రిన్సిపాల్‌లు,ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేసి,జాతీయ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,ఎంపిడివో కలకోటి రామ్మోహన్‌చారి,వైస్ ఎంపిపి జూకంటి శిరీష అనిల్,మార్కెట్ వైస్ చైర్మన్ బూసి సదాశివరెడ్డి,ఎంపిటిసి లు మాదాసి సువర్ణ,జెట్టి దేవన్న,కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం,నాయకులు,అధికారులు ఈర్ల శ్రీనివాస్,జిన్నా రామచంద్రారెడ్డి,ఏపిఓ మంజుల,డిప్యూటీ తహసీల్దార్ ధీరజ్,శ్రీనివాస్, సుధాటి కరుణాకర్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,సింగిల్విండో డైరెక్టర్లు,మార్కెట్ డైరెక్టర్లు,వార్డు సభ్యులు,ఆర్ఐలు, సీసీలు,సిఏలు, కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు,ఆయా పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు ప్రశంసా పత్రాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తూ నిరంతరం అత్యుత్తమ సేవల్ని అందిస్తున్న ఉద్యోగులను గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వం ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి ప్రశంసా పత్రాలను అందజేస్తారు. ఇందులో భాగంగా చిగురుమామిడి మండల రెవెన్యు కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యు ఇన్స్‌పెక్టర్ పూదరి రాజు కరీంనగర్‌లో మంత్రి గంగుల కమలాకర్ చేతులు మీదుగా, జైలు శాఖ సిద్దిపేట జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పీచుపల్లి గ్రామానికి చెందిన గడ్డం మల్లారెడ్డి కూడా ఉత్తమ ఉద్యోగిగా సిద్దిపేట జిల్లాలో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. చిగురుమామిడి మండలం నుండి ఇద్దరు ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు రావడం పట్ల మండల ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

## శాతవాహన విశ్వవిద్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:

77వ స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలు మంగళవారం శాతవాహన విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య మల్లేష్ సంకసాల జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం-పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 15 :



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర)లో 1991-92 సంవత్సరంలో విద్యను అభ్యసించిన 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తాము చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో సుమారు రూ.30వేల విలువగల సౌండ్ సిస్టం బహుకరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యంతో చదివి ఉన్నతస్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ కవిత, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పోత్కపల్లి పోలీసులకు ఉత్తమ సేవా పతకాలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ లకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పథకాలు లభించాయి. రామగుండం కమీషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి త్రివర్ణ పతాకాన్ని అవిష్కరించారు. అనంతరం 2022 సంవత్సరంలో విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది సిబ్బందికి అందజేశారు. కఠిన సేవా పతకం - 01, అంత్రిక్ సురక్ష పతకం - 03, అతి ఉత్కృష్ట్ పతకం - 18, ఉత్కృష్ట్ పతకం - 03, మొత్తం 25 మందికి అందజేశారు. ఇందులో భాగంగా విధి నిర్వహణలో విశేషంగా శ్రమించి ఉత్తమ ఫలితాలు సాధించిన పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లుకు అతి ఉత్కృష్ట్ పతకం, మరో కానిస్టేబుల్ కు యారా రాజేందర్‌కు అంత్రిక్ సురక్ష పతకం సిపి స్వయంగా అందజేశారు. మరోక కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ లో రైటర్ గా పనిచేస్తున్న మారవేనా శ్రావణ్ కు ముఖ్య అతిధుల సమక్షంలో ప్రశంసా పత్రం అందజేశారు. పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్స్ గా పనిచేస్తూ ప్రజల మన్నలను పొంది విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభను కనబరిచి పతకాలు సైతం సాధించిన వీరిని ఎస్ఐ శ్రీధర్, తోటి సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు అభినందించారు.

## హుజూరాబాద్ డివిజన్‌లో... గ్రామ గ్రామాన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



పరాయిపాలన నుండి, భారతమాత సంకెళ్లను తెంచి ప్రాణాలర్పించి సాధించిన, అమరవీరుల త్యాగ ఫలితంగా మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని జమ్మికుంట, హుజూరాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక, శంకరపట్నం మండలాల పరిధిలో స్వాతంత్ర్య వేడుకలు గ్రామ గ్రామాన, గడప గడపలో త్రివర్ణ పతాకాలు గాలిలో రేపరేపలాడాయి. జమ్మికుంట మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, కమీషనర్ శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసారు. ఎమ్మార్వో కార్యలయంలో తహసీల్దార్ రజిని, ఎంపిడివో కార్యలయంలో ఎంపిపి దొడ్డె మమత, పోలీస్ స్టేషన్‌లో సిఐ బార్పాటి రమేష్, సింగిల్‌విండో కార్యలయంలో అధ్యక్షులు పొనగంటి సంపత్ జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యసంస్థలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో విరివిరిగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. హుజూరాబాద్ ఆర్డీవో కార్యలయంలో ఆర్డీవో రాజు, మున్సిపల్ కార్యలయంలో వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, కమీషనర్ సమ్మయ్య, పాలకవర్గ సభ్యులు జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. తహసీల్దార్ కార్యలయంలో ఎమ్మార్వో విజయ్, ఎంపిడివో కార్యలయంలో ఎంపిపి ఇరుమల్ల రాణి, పోలీస్ స్టేషన్‌లో సిఐ రమేష్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక, శంకరపట్నం మండలాలలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో, ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గ్రామాలలో, పట్టణాలలో ప్రజలు జాతీయ పతాకాలను వారి ఇండ్లపైన రేపరేపలాడించారు. ఎందరో లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలాలను మనం అనుభవిస్తున్నామని, వారి ఆశయ సాధనకు అందరు కలిసికట్టుగా కడదాకా కొనసాగించాలని, అభివృద్ధి చెందిన దేశాలలో భారత దేశం మొదటివరుసలో ఉండే విధంగా ఐక్యంగా కృషి చేయాలని నేతలు వారి ప్రసంగాలలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, బిక్షపతి, వీరన్నలతో పాటు అనేక మంది ప్రజా ప్రతినిధులు, అధికారులు వేడుకల్లో పాల్గొన్నారు.

## గరీబోళ్ల రైలు బండ్లు గాయబ్..

- 40 పాసింజర్ రైలుబండ్ల రద్దు...
- మూడు మాసాలుగా..

**అష్టకష్టాలు పడుతున్న పేద ప్రయాణికులు..**

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వల్ల దారిద్ర రేఖకు దిగువన ఉన్న అట్టడుగు వర్గాల పేద ప్రజలకు, ఒక చోట నుండి మరో చోటికి ప్రయాణించడానికి కేంద్ర ప్రభుత్వం తరుపున పాసింజర్ రైలు బండ్లు, రాష్ట్ర ప్రభుత్వం తరుపున గరిబోళ్లకు ఎర్రబస్సులు.. ఈ రెండు తీర్ధ ప్రయాణాలు ఈ దేశంలో పేద ప్రజలకు అందుబాటులో ఉన్నవి. ఈ గరీబోళ్ల రైలు బండ్లను గాయబ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వ రైల్వే శాఖ సికింద్రాబాద్ డివిజన్‌లో పేదలకు పాసింజర్ రైలుబండ్లను అందుబాటులో లేకుండా అడుగడుగున గత మూడు మాసాలుగా రద్దు చేస్తు వస్తుండడంతో, సికింద్రాబాద్ నుండి మొదలుకుని మహారాష్ట్ర, బాలార్షా వరకు సుమారు 2కోట్ల మంది పేదలు ప్రయాణించే 40 పాసింజర్ రైలుబండ్లు పేద ప్రజలకు అందుబాటులో లేకుండా పోవడంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు.

ఇది ఇలా ఉండగా, సికింద్రాబాద్ డివిజన్ రైల్వే ఉన్నతాధికారులు గత కొంత కాలంగా రద్దు చేయబడ్డ 40 పాసింజర్ల రైళ్లను ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు రైళ్ల రద్దును తిరిగి పొడగిస్తున్నట్లు రైల్వే స్టేషన్లలో అధికారులు సోమవారం రాత్రి నోటీసులు అంటించారు. దీనితో పేద ప్రయాణికులు రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వంలోని రైల్వే శాఖ, పాసింజర్ రైళ్లను ఎక్కడ పూర్తిస్థాయిలో రద్దు చేస్తారోనన్న ఆందోళనకు ప్రయాణికులు సర్వత్ర భయందోళనకు గురవుతున్నారు. కరోనా వ్యాధి మహమ్మరి పుణ్యామా అని, 2021-2023 ఆగస్టు 15వ తేది స్వాతంత్ర్య దినోత్సవం నాటికి సౌత్ సెంట్రల్ రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్‌లో 36మాసాల కాలంలో 12మాసాలు మాత్రమే పాసింజర్ల రైళ్లు నడిచాయని, ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. గత సంవత్సరం క్రితం బలార్షా-ఖాజీపేట సెక్షన్ల మధ్య మూడోవ రైలు లైన్ నిర్మాణంలో ఉన్న సాకును చూపి కేవలం పేదవాళ్ల ప్రయాణించే పాసింజర్ రైలుబండ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు 8నెలల పాటు రద్దు చేసారు. సూఫర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లు, ఎక్స్‌ప్రెస్ రైలుబండ్లు, గూడ్సు రైలుబండ్లు యధావిధిగా నడిచాయి. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో మాత్రం 40-100 వరకు పాసింజర్ల రైలుబండ్లు రద్దు చేయడంతో లక్షలాది పేద ప్రజానికం అవసరం ఉన్న చోటికి ప్రయాణించడానికి రైలు బండ్లు అందుబాటులో లేకపోవడంతో ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఆర్టిసి బస్సులను ఆశ్రయించక తప్పలేదు. ఆర్థికంగా 50 రూపాయలతో సాగే ప్రయాణపు చార్జిని 500 రూపాయలు చెల్లించవల్సి వచ్చింది. పాసింజర్ రైలు బండ్లలో పేద ప్రయాణికులు భోజనానికి 50కిలోల లోపు బియ్యం, చింతపండు, మిరపకాయలు, ఉల్లిగడ్డలు, విస్తరాకుల కట్టలు వారివెంట తీసుకువెళ్లే వసతి పేదలకు ఉండేది. ఇప్పుడు అలాంటి వసతులు లేకుండా పోవడంతో ప్రజలు మదనపడుతున్నారు. భువనగిరి, జనగాం, స్టేషన్ ఘన్‌పూర్, వరంగల్, ఖాజీపేట, జమ్మికుంట, రామగుండం, మంచిర్యాల, రవింద్రఖని, మందమర్రి, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్, మణిఘర్, రాజూరా, బాలార్షా ప్రాంతాలకు ఉత్తర తెలంగాణ జిల్లాలోని సుమారు 3లక్షల మంది కోల్‌బెల్ట్ సింగరేణి ఏరియాలలో బొగ్గు బావిలో ఉద్యోగాలు, ఇతర చిన్న చిన్న వ్యాపారాలు, కూలినాలి పనులు చేసుకుని జీవించే వారు, గత రెండు సంవత్సరాలుగా పాసింజర్ రైలుబండ్లు ప్రయాణించడానికి అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఆందోళలనకు గురవుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖాజీపేట-అజ్నీ పాసింజర్, భద్రాచలం రోడ్-బలార్షా సింగరేణి పాసింజర్, డోర్నకల్-ఖాజీపేట పాసింజర్, ఖాజీపేట-సిర్పూర్ పాసింజర్, సికింద్రాబాద్-వరంగల్ కాకతీయ పాసింజర్, సిర్పూర్-కరీంనగర్ పాసింజర్, నిజామాబాద్-కరీంనగర్ పాసింజర్, మణుగూర్ పాసింజర్ లాంటి 40 పాసింజర్ రైలుబండ్లను సికింద్రాబాద్ డివిజన్ రైల్వే అధికారులు రద్దు చేయడం పట్ల ఈ ప్రాంతాల నుండి ప్రయాణించే పేద ప్రజలు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజుకు వందలాది రైలుబండ్లు నడుస్తున్నాయి. ఒక్క గరిబోళ్ల ప్రయాణించే పాసింజర్ రైలుబండ్లు రద్దు చేయడం వల్ల కేంద్ర ప్రభుత్వానికి ఒరిగే నష్టం ఎందో.. ? లాభం ఏందో.. తెలంగాణ రాష్ట్రం నుండి పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న 17మంది ఎంపిలు రైల్వే శాఖ తీరుపై గళం విప్పాలని ఈ ప్రాంతంలోని పేద ప్రయాణికులు ఎంపిలను డిమాండ్ చేస్తున్నారు.

### పాసింజర్ రైళ్ల రద్దు.. ? చిన్న రైల్వే స్టేషన్ల ఎత్తివేత..? ఉద్యోగుల తగ్గింపు.. ?

భారతదేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన కేంద్ర, రైల్వే శాఖ అత్యధిక ఉద్యోగులను కలిగిన ప్రభుత్వ శాఖగా నిలిచింది. అయితే తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ డివిజన్‌లో 40-100 వరకు నడుస్తున్న పాసింజర్ రైలుబండ్లను అంచలంచలుగా తగ్గించి (చివరకు రద్దు చేసి) పేద ప్రయాణికులను ఎక్స్‌ప్రెస్ రైలుబండ్లకు అలవాటు పడేవిధంగా చర్యలు తీసుకోవడానికి రైల్వే శాఖ అధికారులు పావులు కదుపుతున్నట్లు తెలిసింది. ఆదాయంలేని చిన్న చిన్న రైల్వే స్టేషన్ల ఎత్తివేసి, అక్కడ ఉన్న ఉద్యోగులను వేరొక చోటికి పంపివేసి, ఉద్యోగుల భారాన్ని తగ్గించుకోవడానికి రైల్వే శాఖ అంతర్గత కుట్రలు పొందుతున్నట్లు ఒక రైల్వే శాఖ ఉన్నత రిటైర్డ్ ఉద్యోగి అన్నారు. పాసింజర్ రైలు బండ్లు నడిచే స్థానంలో సంపన్న దిగ్గజాల పెద్ద వ్యాపార స సంస్థల ప్రైవేట్ గూడ్స్ రైలు బండ్లను భారత రైల్వే లైన్ పట్టాలపై నడిపిస్తే, రైల్వే శాఖకు భారీ ఆదాయం రాబట్టడానికి ప్రణాళికలు జరుగుతున్నట్లు ఆరోపణలు భగ్గుమంటున్నాయి. పాసింజర్ రైలుబండ్లు రద్దయిపోతే అట్టడుగు పేద ప్రజల నుండి ప్రభుత్వంపై ప్రజలు పరోక్షంగా ఓటు రూపకంగా తిరుగుబాటు చేసే ప్రమాదం పొంచి ఉన్నట్లు ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. యధావిధిగా సికింద్రాబాద్ డివిజన్‌లో అన్ని ప్రాంతాలకు 2021ముందు ఎన్ని పాసింజర్ రైలుబండ్లు నడిచాయో.. అన్ని బండ్లు యధావిధిగా నడిపించాలని ఈ ప్రాంత పేద ప్రయాణికులు పార్లమెంట్ సభ్యులను, రైల్వే శాఖ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## ప్రెస్ క్లబ్ లో జెండా ఆవిష్కరించిన ఎస్ఐ శ్రీధర్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో గల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు స్థానిక ఎస్ఐ శ్రీధర్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వీరేశం, ఉపాధ్యక్షులు చెరుకు శంకర్, ప్రధాన కార్యదర్శి వంగ మహేష్, కోశాధికారి వినోద్, కార్యదర్శి దేవేందర్ రెడ్డి, సుదర్శన్, తిరుపతి రెడ్డి,ప్రశాంత్, షబ్బీర్, రామస్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సర్పంచులు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు కుల సంఘాలు, యూత్ సంఘాల నాయకులు జాతీయ జెండాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. అదే విధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జమ్మికుంట కార్యాలయంలో పిఏసిఎస్ అధ్యక్షులు పొనగంటి సంపత్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, విద్యార్థులు, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, సీఈవో రవీందర్, వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు, ఎంపిటిసి రాజేశ్వర్ రావు, కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి సారంగం, పొనగంటి మల్లయ్య, దయ్యాల శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న అడిగొప్పుల సదయ్య

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వావిలాలలో గణితోపాధ్యాయునిగా పనిచేస్తున్న అడిగొప్పుల సదయ్య ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. అడిగొప్పుల సదయ్య గత సంవత్సరం, గత మాసంలో ( రెండుసార్లు) మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖాధికారి వినతి మేరకు కరీంనగర్ జిల్లా విద్యాశాధికారి ఆదేశానుసారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా హెడ్ క్వార్టర్స్ మహబూబ్ నగర్ లో తృతీయ సోపాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌కి శిక్షణ ఇవ్వడం జరిగింది. వారి సేవలకు గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవం జిల్లా స్థాయి వేడుకలు - 2023 లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ప్యాట్రన్ అయిన జిల్లా కలెక్టర్ జి. రవి అడిగొప్పుల సదయ్యకి జిల్లా స్థాయి ఉత్తమ సేవా అవార్డును మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. జిల్లా ఉత్తమ అవార్డును అందుకున్న సదయ్యను బిఎస్‌జి మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి గాజుల రవీందర్, జిల్లా ఆర్గనైజింగ్ కమీషనర్లు ఎం. రాజగోపాల్, వెంకట లక్ష్మి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కంకణాల రాంరెడ్డి, జిల్లా శిక్షణ కమీషనర్ షరీఫ్ అహ్మద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెపి నరేందర్ రావు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

చందుర్తి, ప్రభాతవార్త.



77వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలంలో చిన్నారి విద్యార్థులు చేపట్టిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ పాఠశాల విద్యార్థులు వివిధ వేషాధారణలతో ఆకర్షణగా నిలిచారు.

# రివ్వున ఎగిరిన మువ్వన్నెల జెండాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మువ్వన్నెల జెండా రివ్వున ఎగిరాయి. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను ఘనంగా చేపట్టారు. పారిశ్రామిక ప్రాంతంలోని భారీ పరిశ్రమలతోపాటు, పట్టణంలోని వాడవాడన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తిలక్ నగర్, ఆటో యూనియన్, సిటిజన్ కార్యాలయం, 31, 32వ డివిజన్, కూరగాయల మార్కెట్, గోదావరిఖని ప్రధాన చౌరస్తా, ఆటో యూనియన్ ఆఫీస్, స్వతంత్ర చౌక్, 50వ డివిజన్, కాకతీయ నగర్, 46వ డివిజన్లో జరిగిన వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నగర కమీషర్ సిహెచ్.నాగేశ్వర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. స్థానిక రీగల్ షూ మార్ట్ సమీపంలో గల కాంగ్రెస్ జెండా గద్దె వద్ద జాతీయ జెండాను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. శివాజీనగర్‌లోని బిజెపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ జాతయా జెండా ఆవిష్కరించారు. ప్రధాన చౌరస్తాలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో యూనియన్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. వీరాంజనేయ హమాలీ సంఘం, శ్రీరామ హార్డ్‌వేర్ సంఘం, రైస్ మిల్ హమాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సంఘాల గౌరవ అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపలి లెల్లయ్య యాదవ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. బిజెపి రాష్ట్ర నాయకుడు కౌశిక హరి ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో పట్టణంలో బైక్ ర్యాలీ చేపట్టారు. టిఎల్‌పి పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

### భారీ పరిశ్రమల్లో ఘనంగా వేడుకలు...


ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్ఎఫ్‌సిఎల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ సిజిఎం కేదార్ రంజన్ పాండ్ జాతీయ జెండా ఆవిష్కరించి, ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో జిఎం చింతల శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించి, ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో సిఇఓ అలోక్ సింగాల్, సిజిఎం సుధీర్ కుమార్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించి, ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు.

### రామగుండం పోలీస్‌కమీషనరేట్‌లో

మొట్టమొదటి సారిగా రామగుండం పోలీస్ కమీషనరేట్ నూతన భవనంలో వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా సిపి రెమా రాజేశ్వరీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండా ఆవిష్కరించారు. 2022వ సంవత్సరంలో విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది సిబ్బందికి పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు, ఎసిపిలు పాల్గొన్నారు.

## కెసిఆర్ సేవా దళం మహిళా మండల అధ్యక్షురాలిగా శ్రీవాణి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



కెసిఆర్ సేవా దళం సుల్తానాబాద్ మండల అధ్యక్షురాలిగా మండలంలోని సుగ్లాంపల్లె గ్రామానికి చెందిన మామిండ్ల శ్రీవాణిని నియమించినట్లు కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి, జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ నియామకపు పత్రాన్ని శ్రీవాణికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ సేవా దళం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో చేపడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం జిల్లా అధ్యక్షుడు దండె వెంకన్న, ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య, చిప్ప శ్రీకాంత్, శ్రీనివాస్, గ్యాజంగి శ్యామల తదితరులున్నారు.

## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



భారత 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో సిఐ జగదీష్, మున్సిఫ్ కోర్టులో జడ్జి జిఎస్ఎల్ ప్రియాంక, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, మండల పరిషత్ కార్యాల యంలోఎంపిపి బాలాజీ రావు, మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ ముత్యం సు నీత, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్ పర్సన్ బుర్ర మౌనిక, నెహ్రూ విగ్రహం వద్ద సీనియర్ జర్నలిస్ట్ సామాల హరిక్రిష్ణ, గాంధీ విగ్రహం వద్ద వార్డు కౌన్సెలర్ అనుమాల అరుణలతోపాటు పట్టణంలోని వివిధ వార్డులలో ఆయా వార్డు కౌన్సెలర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల కరస్పాండెంట్ మాటివి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. క్రిష్ణ ప్రియ, సంజీవ్ ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో పోరాడిన సమరయోధుల పలితంగానే నేడు భారత జాతి స్వాతంత్ర ఫలాలను అందుకుంటుందన్నారు.

## అత్యుత్తమ సేవలందించిన గోదావరిఖని టూటౌన్ సిఐకి ఉత్తమ సేవా పథకం

**- ప్రభుత్వ చీఫ్ విప్ చేతుల మీదుగా పథకం అందుకున్న సిఐ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్‌కు ఉత్తమ సేవా పథకం లభించింది. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టరేట్‌లో జరిగిన వేడుకల్లో సిఐ సూరం వేణుగోపాల్ ఈ పథకాన్ని అందుకున్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్‌తోపాటు పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్‌కు ఉత్తమ సేవా పథకాన్ని, ప్రశంసా పత్రాన్ని అందించారు. అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పథకానికి ఎంపిక చేసిందని సిఐ సూరం వేణుగోపాల్ తెలిపారు. తనకు ఈ సేవా పథకం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కాగా సేవా పథకం అందుకున్న సిఐ సూరం వేణుగోపాల్‌కు టూటౌన్ పరిధిలోని ప్రజల నుంచి అభినందనలు వచ్చాయి.

## అక్రమ టేకు కలప పట్టివేత

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం నర్సింగాపూర్, తిమ్మాపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచి టేకు కపలను మంగళవారం అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. సమీప అటవీ ప్రాంతం నుంచి స్మగ్లర్లు పెద్ద ఎత్తున టేకు కలపను నరికి నిలువ ఉంచగా, సమాచారం అందుకున్న డిప్యూటీ రేంజర్ రాఘువేంద్ర రావు, సెక్షన్ ఆఫీసర్ కలులోద్దిన్, అటవీ శాఖ బీట్ ఆఫీసర్ బాలక్రిష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది అక్రమ టేకు కలపను స్వాధీనం చేసుకున్నారు. ఈ కలప విలువ సుమారు 50వేల వరకు ఉంటుందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈ కలపు బుధవారం జగిత్యాల జిల్లా కల్లెడ డిపోకు తరలిస్తామని అన్నారు. గత కొద్ది రోజుల నుంచి కలప నరికి వ్యాపారం చేయడం ఆనవాయితీగా వస్తుందని, అక్రమ టేకు వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# పెద్దపల్లి వార్త



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త :



పెగడపల్లి మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఫారూఖ్, మార్కెట్ కమిటి కార్యాయలంలో మార్కెట్ చైర్మన్ లోక నిర్మల, సింగల్‌విండొ కార్యాలయంలో వైస్ చైర్మన్ రాజశేఖర్ రావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సతీష్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, బిజెపి పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు గంగుల కొమురెల్లి, ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామ సర్పంచ్‌లు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేంధర్, నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు అనీల్, శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఆర్జీ3,ఏపిఏ ఏరియాలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త



ఎంతోమంది వీరుల త్యాగఫలం ద్వారా భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని ఆర్జీ3 జిఎం ఎన్.సుధాకర్ రావు అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిఎం కార్యాలయం నందు జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిఎం ఆర్జీ3 ఎన్.సుధాకర్ రావు,జిఎం ఏపిఏ కే. వెంకటేశ్వర్లు తో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో గల ఏకైక బొగ్గు సంస్థ గానే కాకుండా తెలంగాణ లో గల అతిపెద్ద పరిశ్రమగా,తెలంగాణకు మణిహారంగా మన సింగరేణి విరజిల్లుతుందని, అలాగే మన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోవడంలో కూడా సింగరేణి తమవంతు సహకారం అందిస్తుందని అన్నారు.అదేవిధంగా ఆర్జీ3,ఏపిఏ ఏరియాలో నిర్దేశించిన బొగ్గు,మట్టి వెలికితీత లక్ష్యాలను సాధించుకుంటున్నామని,ఈ లక్ష్యాలను సాధించడంలో తమవంతు కృషిచేసి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు,వివిధ విభాగాల అధిపతులు,అధికారులు,ఉద్యోగులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ పార్టీలో చేరికలు

**- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు**

కమాన్‌పూర్-ప్రభాతవార్త



మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేట గ్రామానికి చెందిన ఏఎంసి డైరెక్టర్ అనవేన వేణు,బిఆర్ఎస్ నాయకులు గడ్డం నాగేష్, అనవేన మల్లేష్ లను ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సంధర్భంగా క్రమశిక్షణ తో ఉండాలని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని శ్రీధర్ బాబు వారికి సూచించారు.

# మానవత్వం చాటుకున్నఆర్కిడ్ హస్పిటల్ యాజమాన్యం వికాస్ సింగ్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన కొమ్ము అనసూర్య అనారోగ్యంతో బాదపడుతూ అమె రెండు ఊపిరితిత్తులు డ్యామెజ్ అయినవని భర్త కూడా అనారోగ్యంగా ఉన్నారని వారి కుమారుడు 8వతరగతి చదువుతున్నాడు. ఎవరు ఇంట్లో పనిచేయరని కొమ్ము అనసూర్య కు డాక్టర్ ఆక్సిజన్ ఉంటేనే బ్రతుకుతుందని తెలుపడంతో ఆక్సిజన్‌మిషన్ అవసరం ఉందని తెలుపగా ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దృష్టికి తీసుకెళ్లగా వారు ఆర్కిడ్ హస్పిటల్ యజమాన్యం వికాస్ సింగ్‌తో మాట్లాడి లక్ష రూపాయల విలువగల అక్సిజన్‌ను కాన్స టెటర్ సమకూర్చినారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా కొమ్ము అనసూర్య వారి ఇంటికి వెళ్లి సర్పంచ్ సుజాత శ్రీనివాస్ గౌడ్ ఆక్సిజన్ కాన్స టేటర్‌అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నేరుమట్ల మల్లేశం, తోట ప్రభాకర్ రెడ్డి, సెక్రటరీ ప్రవళిక, చొకల్ల కనకయ్య, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అద్యక్షులు మల్యాల మహేందర్, మార్కెట్ డైరెక్టర్ చొక్కల్ల తిరుపతి, వార్డు సభ్యులు మాచర్ల హర్షిత, ఆకుల సురేష్, సత్తు తిరుపతి, నాయకులు సత్తు మోమన్, ఎగొలపు రాజు, తాళ్లపల్లి తిరుపతి, పొత్తూరి తిరుపతి, రాములు, శ్రీను, గణేష్, సాగర్, నాయకులు పాల్గోన్నారు.

# మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటశ్రావణ్ జెండా ఎగరవేయగా, రిజిస్ట్రేషన్, వ్యవసాయ, మండలపరిషత్, మండల వనరుల కేంద్రం గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో ఆయా యాజమాన్యాలు జెండా ఎగురవేశారు. ఉదయం విద్యార్థులు చక్కగా ముస్తాబాయి జెండా వందన కార్యక్రమంలో పాల్గోన్నారు.

**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా వందన వేడుకలు**

భారత స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బూర్గుపల్లిలో మంగళవారం జాతీయ జెండాను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ఎగురవేశారు. గ్రామాల ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గోన్నారు.

## మల్యాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:

77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా మల్యాల మండల పరిషత్ వద్ద ఎంపిటిసి మిట్టపల్లి విమల, పోలీస్ స్టేషన్ లో సిఐ కోటేశ్వర్, అశోక్, ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మౌనిక, రెవెన్యూ కార్యాలయంలో మునీందర్ జాతీయ జెండాలను ఎగురవేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, మార్కెట్ కమిటిలో చైర్మన్ నరేందర్ రెడ్డి, సింగిల్ విండోలో చైర్మన్ రామ్ లింగారెడ్డి జెండా పండుగలను ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ గుడి వద్ద జాతీయ జెండాను ఎగురవేసి మాజీ ఎంపిపి శోభ రాణి జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి, ఆనంద రెడ్డి, లక్ష్మారెడ్డితో పాటు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి పాల్గొన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇంచార్జీ మంద రవీందర్, స్థానిక నాయకులు నివాస ఆధ్వర్యంలో మువ్వెన్నల జెండాను ఎగురవేశారు. కాగా అంబేద్కర్ విగ్రహం కు సంఘం నాయకులు మ్యాక లక్ష్మణ్, బెజ్జంకి చిన్న దుర్గయ్య, మాజీ ఎంపిపి ఆదిరెడ్డి, ఆనంద రెడ్డి, శోభ రాణి, నక్క అనిల్, గుడిసె రవి, మునుగూరి రాకేష్, చందు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. అంతేకాకుండా అంబేద్కర్ విగ్రహం ఆవరణలో సీనియర్ నాయకులు మల్యాల ఈశ్వర్ తన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు. అక్కడే కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మల్యాల ఈశ్వర్, బెజ్జంకి చిన్న దుర్గయ్య, గుడిసె రవి పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలకు ఫర్నిచర్ అందించిన తనయులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని గాజుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు అదేవిధంగా అంగన్‌వాడీ పాఠశాలకు గ్రామానికి చెందిన దొమ్మాటి రాజయ్య జ్ఞాపకార్థం 3బీరువాలు, 10 కుర్చీలను కుమారులు దొమ్మాటి వీరయ్య, డాక్టర్ దొమ్మాటి రవి మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారంగుల సుధాకర్, ఉపసర్పంచ్ క్రాంతికుమార్, పాఠశాల హెచ్ఎం రమేష్, అంగన్‌వాడీ టీచర్ సునీత, వార్డు సభ్యులు ఆశోక్, స్వరూప, బూడిద ప్రకాశం, వేలు ్వల దేవేందర్, పేరం లక్ష్మమల్లు, సాలయ్య, దొడ్డ లింగయ్య, శ్రీహరి, రమేశ్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-హాజరైన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్**

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ పార్లమెంటు సభ్యులు పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వపంల్లి నారాయణతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరైయ్యారు. ముందుగా డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, పార్టీ శ్రేణులు మువ్వన్నెల పథకానికి వందనం చేసి జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పొన్నం ప్రభాకర్, కవ్వంపల్లి సత్యనారాయణ 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రజలకు, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ.. స్వాతంత్ర ఉద్యమంలో పోరాడి అసువుల బాసిఇన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. స్వాతంత్ర ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందాలంటే కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్మంలో నాయకులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, వైద్యుల అంజన కుమార్, మేనేని రోహిత్‌రావు, ఎండి.తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్‌నాయక్, కొరివి అరుణ్‌కుమార్, చర్ల పద్మ, అబ్దుల్ రహమాన్, వెన్న రాజ మల్లయ్య, మడుపు మోహన్, నాగశేఖర్, అఖిల్, మామిడి అనిల్‌కుమార్, కుర్ర పోచయ్య, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఏ మోసి, గడ్డం విలాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:

స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలు, ఎక్స్ ప్లోరికాలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పారమిత విద్యాసంస్తల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ సైనికుడు కిషన్‌రెడ్డిని పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా సన్మానించారు.



ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు స్వా తంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్‌రావు, వినోద్‌రావు, రాకేశ్, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపా ధ్యాయులు, సమన్వయకర్తలు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## జమ్మికుంటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద, మున్సిపల్ కార్యాలయంలో, సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రజనీరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సిఐ రమేష్, మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి గుగులోతు రెడ్డి నాయక్, మండల విద్యావరణుల కేంద్రంలో మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘంలో పిఏసిఎస్ అధ్యక్షుడు పొనగంటి సంపత్, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ రమేష్, ఏవో కార్యాలయంలో ఏవో గోవర్ధన్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, జమ్మికుంట టు వీలర్ మెకానిక్ సంఘం అధ్యక్షుడు ఓదెలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంగపాణి, గ్రామ పంచాయతీలలో గ్రామ సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి జాతీయ నాయకుల వేషదారణలతో పలువురిని విశేషంగా ఆకట్టుకున్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.... స్వాతంత్ర్యం రావడానికి జాతీయ నాయకులు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, జమ్మికుంట ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీ, ఎంపిడివో కల్పన, డిప్యూటి తహశీల్ధార్ సమ్మయ్య, ఆర్ఐ సంతోష్, తిరుపతి పలు పార్టీల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్విన్‌ట్రీ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:



భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్విన్‌ట్రీ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నరులు జాతీ య జెండాలను చేతబూని ప్రభా తభేరి నిర్వహించారు. పాఠశాలల చైర్మన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి పాల్గొని మువ్వ న్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రమణరావు, బి.విజయలక్ష్మి అందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల ప్రజలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, నేతలు, అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగలక్ష్మి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులతో జెండా ఆవిష్కరణ...**

సిరిసిల్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్కరాజశేఖర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తంగళపల్లి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికురాలు కృష్ణవేణి జెండా ఆవిష్కరించారు. రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు శక్తి సూపర్ షీ అనే కార్యక్రమంలో భాగంగా తంగళపల్లి గ్రామ పంచాయతీ మహిళా కార్మికులతో జెండా ఆవిష్కరించి కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో...**

మండల యాదవ సంఘం కార్యాలయంలో యాదవ సంఘం అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్ స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, గౌరవ అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, జిల్లా నాయకులు అరుకుటి మల్లేశం, మోతె మహేష్, మిరల శ్రీనివాస్ యాదవ్, అరుకుటి మహేష్ యాదవ్, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**భట్రాజు సంఘం ఆధ్వర్యంలో...**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సిరిసిల్ల భట్రాజు సంఘంలో జాతీయ జెండాను అధ్యక్షులు నన్నపరాజు లక్ష్మీనరసింహారాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సత్యనారాయణ రాజు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రాజు, సంస్కృతి కార్యదర్శి మహేష్ రాజు, ప్రచార కార్యదర్శి లక్ష్మణ్ రాజు, కార్యవర్గ సభ్యులు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలను చూస్తే మంత్రి వణుకు

**- నిధులు మావి...బొమ్మలు మీవా...**

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో గౌడ సంఘం నిర్మాణానికి అప్పటి ఎంపీ పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్మించిన భవనానికి ఇప్పుడు రంగులు వేసి కేటీఆర్ బొమ్మ పెట్టడం ఏంటని ప్రశ్నించారు. అకారణంగా తమను పోలీసులు అడ్డుకున్నారన్నారు. ప్రజలు ప్రశ్నిస్తారని మంత్రి కేటిఆర్‌కు భయం పట్టుకుందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన రోజే ప్రజల స్వేచ్ఛను హరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు ప్రశ్నించే సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మునిగల రాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వాడవాడల మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. వేములవాడ రాజేశ్వర స్వామి ఆలయ కార్యాలయంపై ఆలయ ఈఒ కృష్ణప్రసాద్ జెండా ఎగర వేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ మాధవి అధ్యక్షతన జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నిప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పట్టణంలో బ్యాండ్ చప్పుళ్లతో జాతీయ గీతాలు ఆలపిస్తూ అందరిని ఆకర్షించారు.

# లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఆక్యుప్రేషర్ మ్యాగ్నెటిక్ చికత్స శిభిరం

వేములవాడ ప్రభాతవార్త: నేటి నుండి 22 వతేది వరకు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో మొదటి బైపాస్ రోడ్డులోని మున్నూరుకాపు సత్రంలో ఆక్యుప్రెషర్ మ్యాగ్నెటిక్ చికిత్స శిభిరాలు నిర్వహిస్తున్నట్లు వేములవాడ లయన్స్ క్లబ్ అద్యక్షులు మారం కుమార్ తెలిపారు. శిభిరంలో మెడనొప్పి తలనొప్పి, బిపి, షుగర్,థైరాయిడ్ ఇంకా అనేక రకాల ఆక్యూప్రెషర్ మ్యాగ్నెటిక్ ద్వారా వైద్యులు వైష్ణవ ఆద్వర్యంలో చికిత్స అందిస్తారు. ఇట్టి సదావకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని లయన్స్ క్లబ్ ప్రతినిధులు కోరారు.

# 77 జెండాలతో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**వేములవాడ ప్రభాతవార్త:** 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు 77 జెండాలను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం బిజేపి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ శివారులోని పచ్చడి మైదానంలో బాజపా నాయకులు కార్యకర్తలు 77 జెండాలను భారతదేశ చిత్రపటం ఆకృతిలో పెట్టి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అద్యక్షులు ప్రతాపరామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేవుల మల్లికార్జున్, రాష్ట్ర దళిత మోర్చా నాయకులు కుమ్మరి శంకర్, బిజేపి పట్టణ అద్యక్షులు సంతోష్‌బాబు, నాయకులు అన్నారం శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఏనుగు మనోహర్‌రెడ్డి

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని పాత ఆంధ్రాబ్యాంకు చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పాల్గొని జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరాల శేఖర్, ఏఎంసి డైరెక్టర్ కమలాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజేందర్, ప్యాక్స్ డైరెక్టర్ కాశ శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, ముత్త మహేష్, పులి రవి, రాజిరెడ్డి, కూరగాయల శేఖర్, మహేష్, కంకణాల క్రాంతి, మల్లేశం, రాము, భగవాన్, కొండ శేఖర్, పొన్నం శ్రీధర్, వెంకన్న, గోస్కుల వేణు, సాయి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- నూతనంగా నిర్మించిన జాతీయ చిహ్నాం జెండా గద్దెను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, నేతలు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల పరిసత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంపీపీ పడగల మానస అధ్యఓతన ఘనంగా జరిగాయి. నూతనంగా నిర్మించిన జాతీయ చిహ్నాం జెండా గద్దెను ప్రారంభించి, జాతీయ జెండాను ఎంపీపీ పడగల మానస ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, స్థానిక సర్పంచ్ అంకారపు అనిత, ఎంపిటిసి కోడి అంతయ్య, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, మాజీ ఎంపీపీ జూపల్లి శ్రీలత శ్రీనాథరావు, మాజీ ఏఎంసి చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఎంపిడివో లచ్చాలు, తహసీల్దార్ నాగలక్ష్మి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం అధ్యక్షుని సత్కరించిన జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు కూర అంజిరెడ్డి...

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన రెడ్డి సంఘం గ్రామ అధ్యక్షుడు రాగిపెల్లి రఘుపతిరెడ్డిని జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు కూర అంజిరెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూర అంజిరెడ్డి మాట్లాడుతూ రెడ్డిలు అందరూ ఐక్యంగా ఉండి, కుల సంఘ బలోపేతానికి కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పూర్మాని రామలింగారెడ్డి, సంఘం మండల అధ్యక్షుడు ఏసిరెడ్డి రాంరెడ్డి, రెడ్డి సంఘం నాయకులు ఎగుమామిడి రమణారెడ్డి, కూర శంకర్‌రెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాపురెడ్డి, వెంకట్‌రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న చిన్నలింగాపూర్ ఎంపిటిసి...

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము మంత్రి కేటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి కేటిఆర్ రాముకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎంపిటిసి రాముతో పాటు బిఆర్ఎస్ పార్టీలో పలువురు నేతలు చేరారు.



# స్వాతంత్ర్యదినోత్సవం వేళ అన్నం హాస్టల్ విద్యార్థుల ఆందోళన

## - విద్యార్థులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణలోని సమీకృత వసతీగృహంలోని విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవం రోజున చెడిపోయి దుర్వాన వెదజల్లుతున్న బోజనం పెట్టారని బోజనంతో సహా రోడ్డుపైకి వచ్చి ఆందోళ చేశారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విద్యార్థులు ఆయా పాఠశాలలకు వెళ్లి తిరిగి హాస్టల్‌కు రాగా మధ్యాహ్నం భోజన సమయంలో టిఫిన్ పెట్టడంతో పాటు నాణ్యతలేని ఇడ్లీలు పెట్టగా అవి దుర్వాసన రావటంతో విద్యార్థులు ఆకలితో అలమటిస్తూ ప్లేట్లలోని టిఫిన్‌తో పాటు నేరుగా అంబేడ్కర్ చౌరస్తాకు చేరుకొని ఆందోళన దిగారు. ఇదే సమయంలో స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు విషయం తెలుసుకని సమీకృత వసతీగృహానికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేతో తమ సమస్యలను వివరించారు. హాస్టల్‌లో మెను ప్రకారం భోజనం పెట్టడం లేదని వంటలు రుచికరంగా ఉండటంలేదని దుర్వాసనతో ఉంటున్నాయని వారు తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు జిల్లా సంక్షేమ అధికారితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. వెంటనే మంథని హాస్టల్‌కు వచ్చి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని బాద్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తాము హాస్టల్‌కు వచ్చి విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేస్తామని బాద్యులైన వారిపైన చర్యలు తీసుకుంటామని ఆయన ఎమ్మెల్యేకు హమి ఇచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి హమి మేరకు విద్యార్థులు ఆందోళనను విరమించారు. ఇదిలా ఉండగా వసతీగృహాం విద్యార్థులు నాసిరకం టిఫిన్ పెట్టడంతో పాటు అది దుర్వాసన వెదజల్లటంతో ఆందోళకు దిగిన విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి హాస్టల్‌కుచేరుకుని విద్యార్థులకు మద్దతు ఇచ్చారు. విద్యార్థులకు వెంటనే న్యాయం చేయాలని బాద్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాగా స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఈ సంఘటన జరుగటంతో మంథని ప్రాంతంలో చర్చనీయాంశమైంది. ఈ సంఘటనపైన జిల్లా అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మంథని - ప్రభాతవార్త



మండంలోని రచ్చపల్లి, పుట్టపాక గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రచ్చపల్లి గ్రామానికి చెందిన బుక్కత తిరుపతి, పుట్టపాక గ్రామానికి చెందిన ఎడ్ల శ్రావణ్‌కుమార్ వారి అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సెగ్గెం రాజేష్,జనగామ నర్సింగరావు,హుస్సేనీబీ, చొప్పరి సదానందం తో పాటు పలువురు పాల్గొన్నారు.

# యైటింక్లయిన్‌కాలనీ ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్బంగా సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది ననుంచి ఆయన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్జీ 2 ఏరియాలో ఎంపికైన ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. సేవా భవన్‌లో సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, అధికారుల సంఘం ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, అధికారుల సంఘం తరుపున అధికారి మధుసూదన్, వికెపి పిఓ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహరావు, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం పర్సనల్ జి.రాజేంద్ర ప్రసాద్ తదితరులున్నారు. అదేవిధంగా యైటింక్లయిన్‌కాలనీ హనుమాన్ నగర్‌లో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా చేపట్టారు. సంఘం అధ్యక్షుడు దేవనపల్లి చక్రపాణి జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకులు బండారి రాయమల్లు, జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్, గౌరవ అధ్యక్షులు గుండేటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కురుమ శ్రీనివాస్, సింగని ప్రకాష్, జల్లి శంకర్, చిట్టి మహేష్, దుబ్బ కుమార్, మహిళా అధ్యక్షురాలు విజయ చంద్రశేకర్, మల్లేశ్వరీ, ఆడేపు శ్రీనివాస్, శ్రీరాముల సత్యనారాయణ, బండారి శ్రీనివాస్, దిడ్డి లక్ష్మణ మూర్తి, గాజుల కనకయ్య, బుర్ల సంపత్, బూర్ల ప్రభాకర్, అందె సమ్మయ్య తదితరులున్నారు. గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాను సిఐ సూరం వేణుగోపాల్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో సిఐ 2 అఫ్జలోద్దీన్, ఎస్ఐలు మధుసూదన్, ఎస్‌కె.ఫరీద్, ఎఎస్ఐలు భాస్కర్, రామలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణా రెడ్డి, కానిస్టేబుల్ ప్రవీణ , కనకయ్య, భార్గవ్, ఇమ్రోజ్ తదితరులున్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మరువద్దు

మంథని - ప్రభాతవార్త



భారతదేశానికి స్వాతంత్ర్య తీసుకవచ్చిన సమరయోధుల త్యాగాలను ప్రాణాలు అర్పించి మహనీయులను దేశ ప్రజలు ఎల్లప్పుడు స్మరించుకోవాలని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుఅన్నారు. స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్‌జెండా వద్ద, ప్రభుత్వ ఆసుపత్రిలో, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాని అవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులుల ఎదురించి అనేక మంది స్వాతంత్ర్య సమరయోదులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి మనకు స్వాతంత్ర్య ఫలాలను అందించారని ఆయన అన్నారు. స్వాతంత్ర్య ఫలాలు అనుభవించే ప్రతి ఒక్కరు స్వాతంత్ర్య సమరయోదుల త్యాగాలను మరిచిపోవద్దన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాల ప్రపంచంలో సంపన్న దేశంగా ఎదగాలని అన్నివరాగ్గలకు సంబంధించిన అభివృద్ది సంక్షేమంలో ముందుండాలని ఆనాడే పంచవర్ణ ప్రణాళికను మొదలు పెట్టి బారతదేశ మొదటి ప్రధాని గా జవహార్‌లాల్ నెహ్రూ అదేవిదంగా మహత్మాగాంధీ కన్నకలలను అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని స్పూర్తిగా ఆదర్శంగా తీసుకుని ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశాన్ని పాలించారన్నారు. ఇందిరాగాంధీ దేశ సమగ్రత సామరస్యం గురించి వారి ప్రాణాలను దేశం కోసం ఆర్పించిన వీరవనిత అని అన్నారు. అదేవిధంగా రాజీవ్‌గాంధీ భారతదేశాన్ని మరింత అభివృద్ది పథంలోకి తీసుకెళ్లాలని అనేక విధానపరమైన నిర్ణయాలు తీసుకుని తీవ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోవటం జరిగిందన్నారు. ఇందిరా, రాజీవ్‌గాంధీ స్పూర్తిని కాంగ్రెస్ నాయకులు ముందుకు తీసుకెళుతారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవస్థలను రూపు మాపాలని ఎన్ని కుతంతాలు చేసినా ఈదేశ సమగ్రత అభ్యున్నతి, అభివృద్ది, సంక్షేమం గురించి అధికారం ఉన్నా లేకున్నా దేశ ప్రజల గురించి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని సోనియాగాంధీ, రాహూల్‌గాంధీ దేశ ప్రజలకు భరోసా ఇచ్చారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని అన్ని విభాగాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు స్వాతంత్ర్య సమరయోదుల స్పూర్తిని ఆదర్శంగా తీసుకుని రాబోయే కాలంలో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మొదటి స్థానంలో ఉండేలా కృషిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పెండ్రు రమ సురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, నాయకులు సెగ్గెం రాజేశ్, ఇనుముల సతీష్, శశిభూషణ్‌కాచే, ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, మంతని సత్యం, పేరవేన లింగయ్యయాదవ్, ఎరుకల ప్రవీణ్, నూకల బానయ్య, ఆజీంఖాన్, పోలు శివ, గోటికార్ కిషన్, జనగామ నర్సింగరావు, కాసిపేట బాపు, అయిలి ప్రసాద్, తోకల మల్లేశ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మంథని వార్త



# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

జమ్మికుంట, ప్రభాత వార్త:

ట్రాన్స్‌ఫార్మర్ పై మృతి చెందిన కోతిని తీయబోయి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..... జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ముకుంద సతీష్ (53) అనే వ్యక్తి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పై మృతిచెంది ఉన్న వానరాన్ని తీయబోతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో పై నుండి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. తీవ్రంగా గాయపడి కొన ఊపిరితో ఉన్న బాధితున్ని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించే తరుణంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. మృతుని నేత్రాలను సదాశివ ఫౌండేషన్ కు దానం చేశారు. దానం చేసిన కళ్ళను హైదరాబాద్ లోని ఐ బ్యాంక్ కు తరలిస్తామని సదాశివ ఫౌండేషన్ వారు తెలిపారు. మృతుని కుమారుడు ఫణీంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బర్పాటి రమేష్ తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



### మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోః

ఇల్లందకుంట మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సరిగొమ్ముల పావని అధ్యక్షతన 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన గావించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ఎందరో త్యాగ మూర్తుల త్యాగఫలం ఈ స్వతంత్ర్య భారతదేశం అని, దేశ రూపకల్పన కోసం వాళ్ళు పడిన కష్టం, త్యాగం, చిరస్మరణీయం అని, ఈ 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాల్లందరిని స్మరించుకుంటూ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు, పాఠశాల ఉపాధ్యాయులు, ఇన్‌చార్జ్ ఎంపిడీవో వెంకటేశ్వర్లు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

### మండల తహసీల్దార్ కార్యాలయంలోః

ఇల్లందకుంట మండలంలోని మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గట్ల రమేష్ ఆధ్వర్యంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. ఇటీవల పదోన్నతి పొందిన వీఆర్ఏలైన పంజాల జనార్ధన్, మధు, తిరుపతి, విక్రమ్, అనూష, కవిత తదితర వీఆర్ఏలను శాలువాతో సత్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ వరలక్ష్మి, గిరిధవర్ రవి, సీనియర్ అసిస్టెంట్ రవిందర్‌రావు, జూనియర్ అసిస్టెంట్ శశి, సిబ్బంది పాల్గొన్నారు.

### మండల పోలీస్ స్టేషన్‌లోః

ఇల్లందకుంట మండలంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

### శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలోః

ఇల్లందకుంట మండలంలో గల శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆలయ ఈవో కందుల సుధాకర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

# రామగుండంలో ఊపందుకున్న ముగ్గురి ప్రచారం

**- ఆశా నిరాశలతో ఆశావాహులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేతోపాటు ఒక మాజీ ఎమ్మెల్యే, రెండు పర్యాయాలు ఓటమి చెందిన ఓ డిఫీటెడ్ ఎమ్మెల్యే ముగ్గురు ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. అయితే వీరందరూ జాతీయ పార్టీలు కావడం, అధిష్టానం నుంచి సంకేతాలు వచ్చాయని, టికెట్ తమకు కేటాయిస్తారన్న ధీమాతో ఎన్నికల ప్రచారం విస్తృతంగా రోజు రోజు వేగం పెంచుతున్నారు. ప్రచారంలో వస్తున్న స్పందన చూసి గెలుపు మాదేనని మరీ విశ్వాసంగా హుషారుగా ప్రచారం పెంచుతున్నారు. టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ దాదాపు ఆరు నెలలుగా ప్రచారంలో పోటాపోటీలో నిమగ్నం అయ్యారు. ఇక భాజాపా అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ గత వారం రోజుల నుంచి ప్రచారంలోకి దిగారు. ఈ ప్రాంతంలో వీరి ముగ్గురి ప్రచారంపై ప్రజలలో చర్చ మొదలైంది. అయితే అధికార బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే చందర్ కాకుండా మరో ఐదుగురు కూడా టికెట్ ఆశిస్తున్నారు. వీరు ఐదుగురు సభలు, సమావేశాలు నిర్వహించిన దరిమిలా బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆహ్వానించి, ఆ ఐదుగురు టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, రామగుండం మాజీ తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డిలతో చర్చించారు. సర్వే ఆధారంగానే పార్టీ టికెట్ కేటాయిస్తారని అందరూ పార్టీ జెండా కిందనే పని చేయాలని రామగుండం నియోజక వర్గం ఇన్‌ఛార్జిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇక నుంచి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారని మంత్రి కెటిఆర్ తెలిపారు. దీంతో ఏ విధంగా ప్రజలలోకి వెళ్లాలని మంత్రి ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారు. ఇంతో సోషల్ మీడియాలోనే గాకుండా, ఇతర ప్రముఖ టివి ఛానల్స్‌లో కూడా రకరకాలుగా ప్రచారం జరుగుతుంది. ఒక టివి ఛానల్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు మరోసారి టికెట్ ఇస్తారనే ప్రచారం జరుగుతుంది. అలాగే మరో ప్రముఖ ఛానల్‌లో బ్యూరో చీఫ్ స్థాయి కలిగిన ప్రముఖ జర్నలిస్టులు కూడా రామగుండం సిట్టింగ్‌ను ఆపే అవకాశాల ఉన్నట్లు వ్యాఖ్యానించడం కూడా ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఇక కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కూడా ఈసారి కూడా కాంగ్రెస్ పార్టీ తనకే టికెట్ ఇస్తుందని పూర్తి విశ్వాసంతో ఆయన ఎన్నికల ప్రచారం కూడా ఊపందకుంది. ఇక ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి జి.జనక్ ప్రసాద్ ఢిల్లీ స్థాయిలో తిరుగుతూ ప్రభావితం చేస్తున్నారు. ఆయన ఐఎన్‌టియుసి కోటాలో తనకు టికెట్ వస్తుందని ఆశలు పెంచుకుంటున్నారు. ఇక భాజాపా కూడా తనకే పార్టీ టికెట్ ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ ధీమాతో ఎన్నికల



ప్రచారం ప్రారంభించారు. అయితే బిజెపి నుంచి టికెట్ ఆశిస్తున్నది మరో సీనియర్ నాయకుడు కౌశిక హరి కూడా అధిష్టానంతో ఆయన టికెట్ కావాలని కోరుతున్నారు. తనకే ఈసారి టికెట్ ఇస్తుందని ఆశాభావంతో ఉన్నారు. ఆయన కూడా రాష్ట్ర అధిష్టానంతో లాబీయింగ్ సీరియస్‌గానే చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ సిట్టింగ్‌లకు మొదటి దఫాలోనే ప్రకటిస్తుందని ప్రచారం జరుగుతుంది. రామగుండంలో మూడు పార్టీల నుంచి ముగ్గురు ఉద్దండులే ప్రచార బరిలోకి దిగారు. దాదాపుగా వీరికే టికెట్ ప్రకటిస్తారని ఇక్కడ ప్రచారం కూడా జోరుగానే సాగుతుంది. ఏదైనా సందర్భంలో సొమారపు సత్యనారాయణకు టికెట్ రాకపోయిన మరో కారణంతో అయిన చివరి నిమిషంలో ఆయన కూడా స్వతంత్ర అభ్యర్థిగానే పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు కూడా ఇక్కడ చాలా కాలంగా ప్రచారం జరుగుతుంది. ఈసారి జరిగే ఎన్నికలలో మాత్రం సొమారపు సత్యనారాయణ పోటీలో తప్పక ఉంటారని ప్రచారం జరుగుతుంది.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు దేశ సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని, మహానీయుల త్యాగలను ప్రజలకు చాటి చెప్పాలనే సంకల్పంతో భారీ ర్యాలీ చేపట్టారు. పాఠశాల నుంచి మజీద్, జెండా, కమాన్ మీదుగా అయ్యప్ప టెంపుల్ నుంచి తిరిగి పాఠశాల వరకు కొనసాగింది. అనంతరం పాఠశాలలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ జాతీయ పతాకం ఎగురవేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్,



రజీయుద్దీన్, పిఇటి నవీన్, స్రవంతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రాజు, ఎంపిఓ సుదర్శన్, వైస్ ఎంపిపి ముత్యాల రాజయ్య, ఎంపిటిసిలు పందిల్ల లక్ష్మణ్, జక్కుల రుక్కమ్మ లక్ష్మిరాజ్యం, కో ఆప్షన్ సభ్యులు హబీబ్, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్రం సిద్ధించడానికి అహర్నిషలు కృషి చేసిన ఎందరో మహానుభావులందరికీ జోహార్లు అర్పిస్తూ వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సెలర్, కో ఆప్షన్ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. చందుర్తి పోలీస్ స్టేషన్‌లో సిఐ కిరణ్ కుమార్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్.శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, వ్యవసాయాధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి దుర్గ రాజు, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి



రామస్వామి, టిఆర్ఎస్ జెండా గద్దె వద్ద పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, బిజెపి జెండా గద్దె వద్ద పార్టీ మండల రాకేష్, సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, పశు వైద్య శాలలో వైద్యాధికారి నితిన్ కుమార్, సంక్షేమ వసతి గృమంలో వార్డెన్ రవీంద్ర స్వామి, ఐకెపి కార్యాలయంల ఎపిఎం రజిత, ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తిరుపతి, కళాశాలలో ప్రిన్సిపాల్ మల్లేశం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి, బిఎస్‌పి జెండా గద్దె వద్ద మండల అధ్యక్షులు కోరుట్ల రమేష్ జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, వివిధ సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాలు ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# ధర్మపురి వార్త

## ఊపిరున్నంత వరకు రామగుండం ప్రజలకు సేవ చేస్తా

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**- గోదావరిఖని చౌరస్తాలో ప్రజా దీవెన సభ**



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఊపిరున్నంత వరకు రామగుండం ప్రజలకు సేవ చేస్తానని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక ప్రధాన చౌరస్తాలో మహిళా, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాదీవెన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్‌కు ఆయన జన్మదినం సందర్భంగా గజమాల వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం రాజ్‌ఠాకూర్ జన్మదిన కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండంలో పుట్టి పెరిగి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే తపనతో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నానని, నా ఆఖరి ఊపిరి వరకు ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.తాను ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన కూడా మరుసటి రోజు నుంచి ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం చేయడం జరిగిందని అన్నారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, పేద ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఇంటింటా ఇన్నోవేటర్ వినూత్న ఆవిష్కరణల స్టాల్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటింటా ఇన్నోవేటర్ వినూత్న ఆవిష్కరణల స్టాల్ అందరిన్నీ ఆకట్టుకుందని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి తెలిపారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ పరేడ్ మైదానంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినూత్న ఆవిష్కరణల స్లాట్ చూపరులను విశేషంగా ఆకట్టుకున్నదని తెలిపారు. ఇందులో పలు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఎగ్జిబిట్స్‌తోపాటు యువ ఆవిష్కర్తలు పాల్గొని తాము రూపొందించిన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. యువ ఆవిష్కర్తలు టి.విక్రం (రైతు కాంతి-9వ తరగతి), వాణి ఉన్నత పాఠశాల సెంటనరీ కాలనీ, రామగిరి మండలం), బి.భగత్ సింగ్ ప్రశాంత్ (కలుపు వ్యవసాయ సాధనం తిలక్ నగర్, గోదావరిఖని), పల్లె రాజు (ఆటోమెటిక్ ఎగ్ ఇంక్యూబేటర్ రాయదండి, అంతర్గాం), మూల శశిరత్ రెడ్డి (ఎలక్ట్రిక్ ట్రాక్టర్ నాగారం, మంథని మండలం)ల వినూత్న ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయని అన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న ఎఎస్ఐ

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి ఎఎస్ బి.రామస్వామి అందించిన ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కలెక్టరేట్‌లో జరిగిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్సీ, చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్ రావు, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌ల చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పోలీసులు పెద్దపల్లి ఎఎస్ బి.రామస్వామిని అభినందించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి కేటీఆర్





- ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన మంత్రి కేటీఆర్
- సారంపల్లి నుండే ఎన్నికల ప్రచారం ప్రారంభం

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని సారంపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని, గౌడ కమ్యూనిటీ హాల్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తప్పుడు ప్రచారం చేసే పార్టీలను నమ్మవద్దని, పనిచేసే పార్టీలనే నమ్మాలని మంత్రి కేటీఆర్ అన్నారు. సారంపల్లి నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సారంపల్లి గ్రామం నుండే మొదలు పెడతానని అన్నారు. ఎన్నికలు వస్తున్న క్రమంలో ఎవరేం చెప్పినా నమ్మవద్దన్నారు. సారంపల్లి గ్రామాభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, పవర్‌లూమ్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, ఎంపిపి పడగల మానస, స్థానిక సర్పంచ్ రమేష్‌గౌడ్, ఎంపిటిసి గుగ్గిల లావణ్య ఆంజనేయులుగౌడ్, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, బిఆర్ఎస్ మండల రాజన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణాత్మక ఆలోచనతో పారదర్శకంగా ప్రభుత్వ పాలన





- శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు
- ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి గృహలక్ష్మి కింద 3వేల కుటుంబాలకు లబ్ధి
- 1319 కోట్ల 48 లక్షల నిధులు నేరుగా రైతు బంధు పెట్టుబడి సహాయం కింద రైతుల ఖాతాల్లో జమా
- 191 ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మన బడి కింద 12 రకాల మౌళిక సదుపాయాలు
- ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందజేత
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మాణాత్మక ఆలోచనతో పారదర్శకంగా ప్రభుత్వ పాలన సాగుతుందని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంగళవారం ఉదయం ముఖ్య అతిథి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేశారు. దేశానికే తలమానికంగా, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక వినూత్నమైన సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తూ, బంగారు తెలంగాణ నిర్మాణానికి బాటలు వేస్తోందని ఆయన అన్నారు. రైతు సంక్షేమం దిశగా లక్షల రూపాయల రుణ మాఫీ పూర్తయ్యిందని, రైతులకు కొండంత అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. మొదటి దఫాలో జిల్లాలోని 81వేల 653 మంది రైతులకు ఉన్న 372కోట్ల 20లక్షల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, ప్రస్తుతం 89వేల 456 మంది రైతులకు 535 కోట్ల 39లక్షల రుణాలకు గాను ఇప్పటి వరకు 15వేల 495 మంది రైతులకు సంబంధించి 35కోట్ల 93లక్షల మాఫీ చేయగా, మిగతా రుణ మాఫీ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సంపద పెంచడం, పెరిగిన సంపాదన పేదల సంక్షేమానికి ఉపయోగించే దిశగా దేశానికి సంబండ వర్గాల సంక్షేమంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ప్రతి కార్యాచరణ అమలు చేసిందని ప్రభుత్వ చీఫ్ విఫ పేర్కొన్నారు. రెండవ విడత గొర్రెల పంపినీ పథకం కింద యూనిట్ ధరను లక్షా 25వేల రూపాయల నుంచి లక్షా 75వేలకు పెంచామని, 190 కోట్ల 82లక్షల వ్యయంతో 10వేల 904 యూనిట్ల గొర్రెల పంపిణీకి ప్రణాళికలు రూపొందించి, ఇప్పటి వరకు 426 యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశామని అన్నారు. గతంలో అన్ని వర్గాల ప్రజలు విద్యుత్ కోతలతో ఇబ్బంది పడ్డారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించి, అన్ని వర్గాల వారికి 24గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం కింద గ్రామీణ ప్రాంతాలలో 212 కోట్లకు పైగా ఖర్చు చేసి ప్రతి గ్రామ పంచాయతీలో ట్యాంకర్, ట్రాక్టర్, శ్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, నర్సరీ, కంపోస్ట్ షెడ్డు, తెలంగాణ క్రీడా ప్రాంగనాలు, పల్లె ప్రకృతి వనాలు వంటి సదుపాయాలు కల్పించామని అన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీలలో జరిగిన అభివృద్ధిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం 14 అవార్డులు అందించిందని అన్నారు. ప్రజలకు మౌళిక వసతులు కల్పించడం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో జిల్లా ముందు వరుసలో ఉందని అన్నారు. మన ఊరు మన బడి కింద జిల్లాలో 191 ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను చేపట్టి 12 రకాల మౌళిక వసతులటు కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం ముక్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 320 స్వశక్తి సంఘాలకు సంబంధించిన 23 కోట్ల 53లక్షల విలువగల రుణం యొక్క చెక్కులను అందించారు. 64 మెప్మా సంఘాలకు ఏడు కోట్ల 40లక్షల విలువజేసే రుణాలను పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ కింద 10వేల రూపాయల విలువజేసే నాలుగు 4జీ ఫోన్లు, లక్షా 50వేల రూపాయల విలువజేసే 9 బ్యాటరీ చైర్లను, లక్షా 75వేల విలువజేసే 12 టూ వీలర్ వాహనాలను, 1500 రూపాయల విలువజేసే 12 వినికిడి యంత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ప్రిన్సిపాల్ జిల్లా సెషన్స్ జడ్జి డాక్టర్ డి.హేమంత్ కుమార్, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, అదనపు కలెక్టర్లు జె.అరుణ శ్రీ, శ్యాం ప్రసాద్ లాల్, డిసిపి వైభవ్ గైక్వాడ్, ఆర్‌డిఓ మధుమోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులున్నారు.

# స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరువలేనివి

- జిల్లా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌పి అట్ల రమణారెడ్డి

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు వృధా పోవని వారి త్యాగ ఫలితంగానే మనం స్వేచ్ఛయుత వాతవరణంలో బ్రతుకుతున్నమని కరీంనగర్ జిల్లా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌పి అట్ల రమణారెడ్డి అన్నారు. ఈ మేరకు 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి వారి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. బ్రిటిష్‌వారు వర్తకానికి వచ్చి మన దేశంపై ఆదిపత్యం చలాయించి మనల్ని నానా ఇబ్బందులకు గురిచేసారనిఅన్నారు. వారు అందించిన త్యాగ ఫలితాన్ని నేడు మనందరం అనుభవిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో బాద్యతయుతంగా విధులు నిర్వర్తించి కీర్తిని ఘడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ అభివృద్ధికి సిఎం కెసిఆర్ ఎంతో కృషి

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ అభివృద్ధికి సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖిల్లాలో 76వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంగా, ఉత్తేజంగా జరుపుకుంటున్న జిల్లా ప్రజలకూ,యావత్ భారత జాతికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి భారతీయుని హృదయం ఉప్పొంగిపోయే విశిష్ట సందర్భమిది. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం అంతరించి,భారత స్వేఛ్చకూ, సార్వభౌమాధికారానికి ప్రతీకగా త్రివర్ణ పతాకం ఆవిష్కృతమై నేటితో 76 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. ఇందుకు ఈ క్రింద పేర్కొన్న ప్రభుత్వ కార్యక్రమాలు ఉదాహరణంగా నిలుస్తున్నాయి.

**రైతు వేదికలు :** దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో రైతువేధికలను నిర్మించాం. తెలంగాణ ఏర్పాటుకు ముందు జిల్లాలో ఒక మండలానికి ఇద్దరు లేదా ముగ్గురు వ్యవసాయ విస్తరణ అధికారులు మాత్రమే ఉండేవారు.

**విద్యుత్ రంగం :** అన్ని రంగాలకు 24 గంటలతో పాటు నిరంతరాయంగా వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.వెలుగు జిలుగుల రాష్ట్రంగా తెలంగాణ కీర్తి నేడు దశ దిశల వ్యాప్తించింది.తెలంగాణలో కరెంటు కోతలు పవర్ హాలీడేలకు శాశ్వత ముగింపు నిచ్చి ముఖ్యమంత్రి చరిత్ర సృష్టించారు.జగిత్యాల జిల్లాలో ప్రతి సంవత్సరం 100 కోట్లకు పైగా వెచ్చించి 1 లక్ష 34 వేల 214 వ్యవసాయ బావులకు 24 గంటలు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 79 కొత్త ట్రాన్స్ ఫార్మర్లను బిగించామన్నారు.

**మెట్ట ప్రాంతంలో జలసిరులు :** వేసవిలో సైతం మత్తడి దుంకుతూ అలుగెల్లుతున్న చెరువులు,ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా రిజర్వాయర్‌లకు వెళుతున్న నదీజలాలు సాగునీటి రంగంలో తెలంగాణ సాధించిన అద్భుతాలను ఆవిష్కరిస్తున్నాయి.

**రోళ్లవాగు ప్రాజెక్టు :** రోళ్లవాగు ద్వారా 20 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరిగింది.ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలోని బోలి చెరువు (బంధం) నీటి నిల్వ సామార్థ్యం 0.175 టిఎంసి నుండి 0.350 టిఎంసికి పెంచడానికి 4 కోట్ల 88 లక్షలు మంజూరై పనులు పూర్తి అయినవి.దీని వలన 5 వేల 44 ఎకరాలు ఆయకట్టు సాగులోకి వచ్చిందన్నారు.

**పునరావాస పథకం (ఆర్ అండ్ ఆర్) :** శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు బాధితులకు గతంలో ఎవరైతే బాధితులు ఉన్నారో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక జీవో తెప్పించి ముంపు గ్రామాలైన రాంనూర్, కోటి లింగాల, మొక్కట్రావ్‌పేట,తాళ్ల కొత్తపేట,చెగ్యాం గ్రామాలకు చెందిన 348 మంది లబ్ధిదారులకు రెండు లక్షల చొప్పున మొత్తం 6 కోట్ల 96 లక్షల రూపాయలను వన్ టైం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

**గృహలక్ష్మి :** సొంత జాగాలో ఇండ్లను నిర్మించుకునే పేదలకు ప్రభుత్వం తరఫున మూడు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించే గృహలక్ష్మి పథకానికి మొన్ననే ధరఖాస్తుల స్వీకరించాం.తొలి విడతలో ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3 వేల ఇండ్ల చొప్పున మంజూరు చేస్తున్నామన్నారు.తరాతమ్య భేదాలు లేకుండా గుడిసెల్లో నివసిస్తున్న వారిక,శిథిలావస్థలో ఇండ్లున్న వారికి ఇండ్ల మంజూరులో ప్రథమ ప్రాధాన్యం ఇవ్వనున్నామన్నారు.

**ఆలయాల అభివృద్ధి :** ఆధ్యాత్మిక క్షేత్రం కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి దేవస్థానంను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మార్గదర్శనం మేరకు వంద కోట్ల రూపాయలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

**ప్రభుత్వ మెడికల్ కళాశాల :** జిల్లాలో వైద్య ప్రమాణాలను మరింత పెంపొందించేందుకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల,ప్రభుత్వ మెడికల్ కళాశాల అందుబాటులోకి వచ్చాయి.510 కోట్ల రూపాయలతో నూతన ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన నిర్మాణం శరవేగంగా జరుగుతుంది.జిల్లా కేంద్రంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయడం వల్ల ప్రతి సంవత్సరం 150 మంది విద్యార్థులు నర్సింగ్ విద్యను అభ్యసించే అవకాశం కలిగింది.

**రోడ్లు భవనాలు,మౌళిక వసతుల కల్పన :** జిల్లాలో 69 కోట్ల రూపాయలతో పలు సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరించే పనులు మంజూరు అయ్యాయి.152 కోట్ల రూపాయలతో 28 హై లెవల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టగా 25 హై లెవల్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తయింది.డిఎంఎఫ్‌టి నిధులు 106 కోట్లతో 66 పనులు మంజూరుకాగా 49 పూర్తి అయ్యాయి.జిల్లా కేంద్రంలో ప్రజలకు అన్ని సేవలు ఒకే చోట లభించేలా చూసేందుకు అన్ని హంగులతో 58 కోట్ల 35 లక్షల రూపాయలతో నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాలంను అందబాటులోకి తెచ్చామన్నారు.

**పంచాయతీ రాజ్(ఇంజనీరింగ్ శాఖ) :** పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో వివిధ పథకాల కింద 1 వేయి 168 పనులు 330 కోట్ల 85 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబడి ఇప్పటి వరకు 835 పనులు పూర్తి చేయడం జరిగింది.

**దళితబంధు :** శతాబ్దాలుగా సామాజిక వివక్షకు,అణచివేతకు గురవుతున్న దళితుల ఉద్ధరణ కోసం దేశ చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా దళితుల అభ్యున్నతిని కాంక్షించి చేపట్టిన గొప్ప పథకం దళితబంధు, జగిత్యాల జిల్లాలో దళిత బంధుపథకంలో భాగంగా మొదటి విడతలో 345 మంది లబ్ధిదారులకు వివిధ యూనిట్లు పంపిణీ చేయడం జరిగింది. రెండవ విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 11 వందల మంది చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ కొనసాగుతుంది.శాసన సభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,జిల్లా ఎస్పీ ఎ.భాస్కర్,జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత,సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.